09 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 189 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన ఆత్రం శ్యాంసుందర్ ను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
ఆదిలాబాద్ లోని సాత్నాల మండలం పార్టీ బీ గ్రామంలో సర్పంచ్ గా ఆత్రం శ్యాంసుందర్ ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు, ఆయనను బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఏకగ్రీవంగా గ్రామాలకు సర్పంచ్ లను ఎన్నుకోవడం గ్రామస్థుల ఐక్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని, ప్రజాభిమానం చూరగొనాలని సూచించారు.



# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం



- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్8 వెలుతురు:**
తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ప్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామి కవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని



లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు.
విడిపోయిన తర్వాత ప్రజా

## అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష



**హైదరాబాద్,డిసెంబర్8 :**
పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సోమవారం ప్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు.

## హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

- ఐటీ, ఇన్నోవేషన్, ఫార్మా, ఏరోస్పేస్ టెక్నాలజీలకు కేంద్రం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీనిపెంచేందుకు కలిసికట్టుగా కృషి
- రాష్ట్రాల సహకారంతోనే వికసిత్ భారత్ కల సాకారం
- ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరణ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్8 వెలుతురు:**
హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు



వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం

మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా

## వందేమాతంరం

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
- అదే స్పూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది
- బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ

**న్యూఢిల్లీ,డిసెంబర్8 వెలుతురు:**
దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ

## ఇండిగో వ్యవహారంలో సమర్థంగా రామ్మోహన్ పనితీరు

- ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం చేరవేత
- పరిస్థితిన సమర్థంగా నిర్వహించారన్న ప్రధాని మోడీ అభినందన



**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**
ఇండిగో వ్యవహారంలో ప్రయాణికులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నారని పౌర



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు
- ప్యూచర్ సిటీలో వంతారా జూపార్క్ ఏర్పాటు
- ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం
- విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం

**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):**
రాష్ట్ర ఖ్యాతిని ఘనంగా చాటేలా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ, ఆర్థిక సదస్సు కోసం దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. రేపటి సమిట్ కోసం ఇంకా పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలి వస్తున్నారు. . భారత్ ప్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఈ సమిట్ లో అంచనా కు మించి తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

- భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు
- మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం
- రాజ్యసభలోపౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,డిసెంబర్8 వెలుతురు:**
ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమాన యాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు

## వందేమాతరంపై ఇప్పడే ఎందుకు చర్చ?

- ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే
- అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా
- నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతకి ప్రగతి సాగింది
- లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం



**న్యూఢిల్లీ,డిసెంబర్8 వెలుతురు:**
దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ



**అమరావతి,డిసెంబర్8 వెలుతురు:**
వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఏపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా

## ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

- వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన
- కొన్ని కంపెనీలు రాష్ట్రాని వీడాయి
- ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది
- ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం
- ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు

పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్టీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు.ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు

## గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణ

సిఎం రేవంత్‌కు ఆహ్వానం పలికిన రోబో



వెలుతురు

## గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణ

హైదరాబాద్,డిసెంబర్8 **వెలుతురు**: భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభమైంది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులకు స్వాగతం పలకడంతో పాటు గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాలను అందరికీ వివరిస్తోంది రోబో. ఇక గ్లోబల్ సమ్మిట్‌కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా రోబో హాయ్ అంటూ పలకరించింది. తిరిగి ముఖ్యమంత్రి కూడా రోబోకు హాయ్ చెబుతూ ముందుకు సాగారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఈ రోబో అందరినీ ఆకట్టుకుంటోంది. అలాగే గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలించారు. ముఖ్యమంత్రితో సినీ నటుడు నాగార్జున కూడా ఉన్నారు. అతను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్ ఆరంభ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ రంగాలకు చెందిన దేశ, విదేశాల ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ రైజింగ్‌పై ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌ను వేదికపై ప్రదర్శించారు.

## నిర్వహణా లోపమే ఇండిగో సంక్షభానికి కారణం

ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమితర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్



చేసుకుంది. సోమవారం ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళవారం ఐటీ , వినోదం సెక్టార్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. తొలిరోజు జరిగిన సమ్మిట్ కు రెండు వందల మంది విదేశి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ కు దేశ ,విదేశాల నుంచి నాలుగు వేల మంది హాజరవుతారని అంచనా. తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాల న్నదే తమ ఆశయమని సిఎం స్పష్టం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇదిలావుంటే ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వయంగా ఆయన కారు నడిపారు.

# హైదరాబాద్ దేశ అర్థిక వ్యవస్థకు మూలస్తంభం

అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో మున్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పన్నుల, గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపంలో రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులను అందించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు కేటాయించి, కారిడార్లు, రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారులు, ఎకనామిక్ కారిడార్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైల్వే కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు, ఎలక్ట్రిఫికేషన్, సిగ్నలింగ్ వంటి పనుల కోసం రూ.32 వేల కోట్లు కేటాయించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో రూ.2,500 కోట్లతో 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ఎ÷-లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఎ÷-లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వరంగల్ లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఉంది. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకుతుందనడంలో సందేహం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. ఈ సదస్సు ద్వారా తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇండిగో వ్యవహారంలో సమర్థంగా రామ్మోహన్ పనితీరు

విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ప్రధాని మోదీ కితాబిచ్చారు. శాఖాపరంగా సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. విమర్శలు పట్టించుకోకుండా ముందుకెళ్లాలని సూచించారు. ఇండిగో వ్యవహారంపై మంత్రి రామ్మోహన్‌నాయుడు.. ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం పంపినట్లు తెలిసింది.ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను నవంబర్ 1 నుంచి అమలు చేస్తున్నట్లు డీజీసీఏకు, పౌరవిమానయాన శాఖకు ఇండిగో సమాచారం ఇచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 1 వరకు కార్యకలాపాలన్నీ సజావుగానే ఉన్నాయని, డిసెంబర్ 3 నుంచి సమస్యలు వచ్చాయని అన్నారు. ఇది పూర్తిగా యాజమాన్య తప్పిదమేనని, కచ్చితంగా ఆ సంస్థపై చర్యలు ఉంటాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఇండిగో వద్ద 2260 మంది పైలట్లు ఉన్నారని అధికారులు చెబుతున్నారు. షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ గడువు కోరారని, ఆయన నుంచి సమాధానం వచ్చాక తదుపరి చర్యలు మొదలవుతాయని అధికారులు అంటున్నారు. ఇండిగో విమానాల వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సోమవారం రాజ్యసభలో వివరణ ఇచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇండిగో వ్యవహారంలో రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంపై ప్రధాని మోదీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇండిగో అంశంలో ప్రయాణికులకు మేలు జరిగేలా.. సమయస్ఫూర్తితో చర్యలు తీసుకున్నారంటూ మంత్రి రామ్మోహన్ నాయుడిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఈ వ్యవహారం లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వైపు నుంచి ఎలాంటి లోటు పాట్లు లేకుండా.. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి రామోహ్మన్ నాయుడితో ప్రధాని మోదీ పేర్కొన్నట్లు సమాచారం. ఇది పూర్తిగా ఇండిగో యాజమాన్య వైఫల్యమని.. కానీ కొంత మంది తెలిసీ తెలియక చేస్తున్న విమర్శలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అలాగే హోంమంత్రి అమిత్ షా సైతం ఫోన్ చేసి పరిస్థితి ఆరా తీసినట్లు తెలుస్తోంది.

ఒకేసారి విమాన కార్యకలాపాల్లో సమస్య వచ్చిందని... ఇది పూర్తిగా యాజమాన్య తప్పిదమని నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. అదీకాక ఈ సమస్య ఉత్పన్నమైనప్పుడు ఇండిగో యాజమాన్యంలోని పలువురు కీలక వ్యక్తులు విదేశాల్లో ఉన్నారని అధికార వర్గాలు ఈ సందర్భంగా స్పష్టం చేశాయి. ప్రయాణీకులకు చుక్కలు చూపించిన ఇండిగోపై తప్పకుండా చర్యలు ఉంటాయని.. అయితే అంతకుముందు తీసుకోవాల్సిన అంశాలపై పరిశీలిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి వరకు సాధారణంగానే ఉన్న వ్యవస్థ... ఒక్కసారిగా కుప్పకూలడానికి గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించాయి. ఇండిగో సంస్థలోనే అత్యధికంగా 2,260 మంది పైలెట్లు ఉన్నారని చెప్పాయి. దేశంలో పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఇండిగో ఎయిర్ బస్ నుంచి 100 విమానాలు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చిందని అధికార వర్గాలు వివరించాయి. ఎయిర్ ఇండియా 500, ఆకాశ 100, స్పైస్ జెట్ 50 విమానాలు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చాయని తెలిపాయి.

# ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు.ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ.9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ÷వ్ ఉన్న ఎడ్యూకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు.

ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కవ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా.. 2025-26 తొలి అర్థ సంవత్సరం అలాగే 2వ త్రైమాసికం ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయా మన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి అదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం లోక్‌సభ లో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు. అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని ప్రతి అణువులో వందేమాతరం ఉందని, మరి దాని గురించి చర్చించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గురించి చర్చిస్తోందని ఆమె ఆరోపించారు. వాస్తవానికి వందేమాతరం ప్రస్తావన వచ్చినప్పుడు, మనకు చరిత్ర గుర్తుకు వస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకప్పటి ప్రధానిగా కనిపించడం లేదు. ఆయన మంచి ప్రసంగాలు చేస్తారు, కానీ వాస్తవాలను అర్థం చేసుకోరు. మోడీ ప్రజలకు వాస్తవాలను అందించే విధానం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. కానీ నేను ప్రజా ప్రతినిధిని ? కళాకారుడిని కాదు' అని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం గురించి ప్రస్తావించినప్పుడు, మనకు మొత్తం చరిత్ర గుర్తుకు వస్తుందని, అది స్వాతంత్ర్య పోరాట చరిత్ర, స్వేచ్ఛ కోసం పోరాటం, నైతికత, బ్రిటిష్ సామ్రాజ్య పతనం గుర్తుకు వస్తుందన్నారు. వందేమాతరం భారతదేశ ప్రజలను రాజకీయ, నైతిక ఆకాంక్షతో అనుసంధా నించిందని అన్నారు. వందేమాతరం నిద్రపోతున్న భారతదేశాన్ని మేల్కొలిపిందని, దానిపై ఈ రోజు చర్చ వింతగా అనిపిస్తుందని చెప్పారు. ఇంతకీ ఈ రోజు ఈ చర్చ అవసరం ఏమిటి, దీని ఉద్దేశ్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం భవిష్యత్తు వైపు చూడాలని అనుకోకుండా, మనల్ని గతంలోకి లాగడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నిజం ఏమిటంటే నేడు ఉన్న ప్రధాన మంత్రి మోడీ ఒకప్పటి ప్రధానిగా లేరని, ప్రస్తుత ఆయన విధానాలు దేశాన్ని బలహీనపరుస్తున్నాయని అన్నారు. నేడు దేశ ప్రజలు సంతోషంగా లేరని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యం ప్రజలు అనేక సమస్యలతో పోరాడుతున్నారని, ప్రభుత్వం వాటికి పరిష్కారాలను కనుగొనడం లేదని అన్నారు. కొందరి కారణంగా దేశానికి హాని జరుగుతోందని అన్నారు. అందుకే ఈ రోజు వందేమాతరం గురించి చర్చిస్తున్నామని, వాస్తవానికి దేశంలోని ప్రతి అణువులో వందేమాతరం సజీవంగా ఉందని, దాని గురించి చర్చించకూడదని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై ఒత్తిడి తేకుండా దేశం దృష్టిని మళ్లించాలని ఈ ప్రభుత్వం వందేమాతరం పై చర్చ పెట్టి కోరుకుంటోందని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం స్వభావాన్ని ప్రశ్నించడం దానికి సంబంధించి నిర్ణయాలు తీసుకున్న గొప్ప వ్యక్తులను అవమానించడమే ఈ చర్చ ఉద్దేశమని విమర్శించారు. నెహ్రూ ఇస్రోను సృష్టించకపోతే, మీరు ఈరోజు చంద్రుడిని చేరుకునేవారు కాదు. ఆయన గెయిల్, బిహెచ్ఇఎల్, సెయిల్‌లను సృష్టించకపోతే భారతదేశం ఎలా ఉండేది? పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ దేశం కోసమే జీవించారని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

# పెట్టుబడులకు కొత్త వేదిక తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**- ఫ్యూచర్ సిటీ గ్లోబల్ సమ్మిట్ ఏరియా**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసి, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను విస్తృతంగా సృష్టించాలనే లక్ష్యంతో, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%–%2025లో సీఎం రేవంత్ రెడ్డి గారు సహచర మంత్రులు మరియు విశిష్ట అతిథులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ప్రారంభం అయిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2047

**- స్పోర్ట్స్, డైరీ స్థాళ్ళను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి...**




**హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వెలుతురు డిసెంబర్ 08:**
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సుమ్మిట్– 2047 లో పాల్గొన్నారు రాష్ట్ర క్రీడా,పశు సంవర్ధక, యువజన సర్వీసుల, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. సుమ్మిట్ లో భాగంగా స్పోర్ట్స్ స్టాల్, డైరీ స్టాల్ ను మంత్రి శ్రీహరి ప్రారంభించారు . స్పోర్ట్స్ స్టాల్ లో గోల్ఫ్, వాలీబాల్ ను కాసేపు సరదాగా ఆడారు. సుమ్మిట్ లో వివిధ శాఖ లు ఏర్పాటు చేసిన స్థాళ్ళను మొత్తం కలియదిరిగి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీహరితోపాటు సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబరితి, ఫిషరీస్ ఎండీ నిఖిల తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

# అఖండ2 మూవీని వీక్షించిన మోహన్ భగవత్

**- చిత్రం బాగుందని ప్రశంసలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ–2 సినిమాను ప్రత్యేకంగా వీక్షించారు. ఇందుకోసం ఢిల్లీలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో ప్రత్యేక షో ఏర్పాటుచేశారు. మోహన్ భగవత్‌తో పాటు అఖండ–2 డైరెక్టర్ బోయపాటి శ్రీను, ఆ చిత్ర నిర్మాతలు కూడా ఈ సినిమాను చూశారు. సినిమా వీక్షణ అనంతరం.. అఖండ–2 మూవీపై ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రశంసలు కురిపించారు. సినిమా చాలా బావుందని చెప్పిన ఆయన.. అందులో కథానాయకులు అద్భుతంగా నటించారని కితాబిచ్చారు. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన అఖండ–2.. తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సి ఉండగా.. అనివార్య కారణాలతో వాయిదా పడి డిసెంబర్ 5కు వాయిదా పడింది. కానీ, విడుదలకు ముందు కొన్ని సమస్యలు తలెత్తడంతో మరోసారి అర్థంతరంగా పోస్ట్‌పోన్ అయింది. అయితే.. ఈ సినిమాను ఈనెల 25న రిలీజ్‌కు సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ మూవీ కోసం ఇప్పటికే థియేటర్ల వద్ద కట్టిన బ్యానర్లను, కటౌట్స్‌ను తీయొద్దని థియేటర్ యాజమాన్యాలకు మూవీ టీమ్ సూచించినట్లు తెలుస్తోంది.

# మా బిడ్డను రక్షించండి

**- మాలి దేశంలో తీవ్రవాదులు కిడ్నాప్ చేశారు**

**- 15 రోజులైనా ఆచూకీ లేదు**

**- ఆ దేశ ప్రభుత్వంతో మాట్లాడి మా బిడ్డలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించండి**

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ప్రవీణ్, రామచంద్ర కుటుంబ సభ్యుల మొర**

**- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

**- విదేశాంగ శాఖతో మాట్లాడిన బండి సంజయ్**

**- కిడ్నాప్ అయిన వారిని రక్షించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడి**



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 08:**
పొట్ట చేతపట్టుకుని బతుకు దెరువు కోసం మాలి దేశంలో పనిచేస్తున్న నల్లమాసు ప్రవీణ్ రెడి, కుమారాకుల రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ బాధితుల కుటుంబ సభ్యులు ఈరోజు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ప్రవీణ్ రెడ్డి తండ్రి జంగయ్యతోపాటు రామచంద్ర సహెూద్యోగులు, స్నేహితులు పలువురు ఈరోజు కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్, ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన రామచంద్ర మాలి దేశంలో రూబీ కంపెనీలో ఏడాది కాలంగా ఉద్యోగం చేస్తున్నారని వారిని గత నెల 23న మాలి దేశంలోని జె.ఎన్.ఐ.ఎం అనే తీవ్రవాద సంస్థ సభ్యులు కిడ్నాప్ చేశారని వాపోయారు. ఇప్పటి వరకు వారిద్దరి ఆచూకీ లేదని, పక్షం రోజులు దాటినా ఆ దేశ ప్రభుత్వం తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తామంతా కూలీ పని చేసుకుంటూ పొలం పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నామని, తమ బిడ్డలను కిడ్నాప్ ఎందుకు చేశారో కూడా తమకు తెలియడం లేదని పేర్కొన్నారు. మాలి దేశ ప్రభుత్వంతో మాట్లాడి వారిద్దరిని కిడ్నాపర్ల చెర నుండి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ భారత విదేశాంగ శాఖ మంత్రిత్వ కార్యాలయ అధికారులతో మాట్లాడారు. మాలి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కిడ్నాపర్ల చెర నుండి తెలంగాణ వాసులను రక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడుతూ... ప్రవీణ్, రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేందుకు మాలి దేశంతో సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య





**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
సోమవారం హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" కార్యక్రమంలో బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పాల్గొన్నారు. గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ పెవిలియన్ స్టాల్స్ తో పాటు వివిధ రంగాలకు స్టాల్స్ ను ఎమ్మెల్సీ కొమరయ్య పరిశీలించారు.మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి శ్రీ సైదులుతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ నవీన్ నికొలస్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో తప్పనిసరిగా అమలు చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. సర్కారు పాఠశాలలు, కళాశాలల్లో ఆధునీక సాంకేతికత ద్వారా డిజిటల్ లెర్నింగ్ సదుపాయాన్ని కల్పించాలి. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడమే కాకుండా వారికి అత్యాధునీక సాంకేతిక పద్ధతులను అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్సీ మల్క సూచించారు. గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో పాటు దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.

### మనమని పిలవాలన్న కోరిక
### నాలో కలిగిన రోజు
### నుంచే నీ నీడ కూడా
### నాకిష్టమే అయిపోయింది

నీ అడుగుల రాగం వింటూనే
నా గుండె తన ధ్వనిని మార్చుకుంది,
నీ అడుగులోనే తన హృదయాన్ని
ఉంచుకున్నట్టు..

నీ దారిలో నడిచిన ప్రతీ క్షణం
నా దారులు నిన్నే చుట్టుకొని
నీ ప్రేమలో సున్నితంగా
కరిగిపోయాయి..

రెండు ప్రాణాలే అయినా
ఒకటిగా కొట్టుకునే పులకరింత
మన ప్రేమకు పుట్టుకైంది..

నా రూపమే కనిపించినా
నా లోపలిద్దరిదీ ఒకటై
నిన్నే శ్వాసించే ప్రేమగా
మారిపోయింది..

నాలో నేను తగ్గిపోగా
నీ పేరు పెరిగింది..
నీ చిరునవ్వు నా శరీరమంతా వెలుగై
నీ స్పర్శ నా హృదయమంతా వేడిగా
నిలిచింది..

ఇక మనిద్దరం కాదు
ఒకే ప్రేమ,
ఒకే హృదయం,
ఒకే అనంతం..



**పూర్ణిమ పసుమర్తి**

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలను కున్నామన్నారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే



ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్–2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్–డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

# సంపాదకీయం.. ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను




ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది.

దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

# కాంగ్రెస్, బిజెపి,వాగ్దాన వలలో బీసీ బిడ్డ సాయి ఈశ్వర్ చారి 'జీవి' తీస్తిరికదయ్యా ..!



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఎన్నో త్యాగాలు చోటుచేసుకున్నాయి. కానీ వీటన్నింటిలోనూ నిలిచిపోయేది ఆత్మగౌరవం కోసం, హక్కుల కోసం, సమానత్వం కోసం చేసిన పోరాటాలే. నాడు ప్రతీ యువకుడిలో, ప్రతీ తెలంగాణ మనసులో అగ్నిజ్వాల రేపిన మలిదశ ఉద్యమంలో శ్రీకాంత్ చారి చేసిన ప్రాణత్యాగం ఒక యుగాన్ని మార్చి వేసింది. ఆయన మృతి తెలంగాణ ప్రజల్ని ఒక్కటిగా నిలబెట్టింది. ఆత్మగౌరవం కోసం, స్వాభిమాన రాష్ట్రం కోసం పోరాడే ధైర్యం ఇచ్చింది. అదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, బీసీల కోసం నేటి కాలంలో సాయి ఈశ్వర్ చారి చేసిన ప్రాణత్యాగం మరొక సామాజిక మేల్కొలుపుకు నాంది పలికింది. ఒక వర్గం తమ హక్కుల కోసం ఎంతగా కేకలు వేయాల్సి వస్తోంది, ఎంతగా వేడుకోవాల్సి వస్తోంది, ఎన్నిసార్లు ప్రాణాలు అర్పించాల్సి వస్తోంది అన్న విషయాలను ఇవి స్పష్టంగా బయటపెడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి, పార్టీల పేర్లు మారుతున్నాయి, కాని బీసీలపై రాజకీయాల స్వరూపం మాత్రం ఒక్కరోజు కూడా మారడం లేదు.

బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగానే భావించడం, ఎన్నికల సమయంలోనే ప్రేమ చూపడం, హక్కులు హామీ చేసినట్టుగా మాట్లాడటం, కానీ ఎన్నికలు ముగిశాక ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం,ఇది స్వతంత్ర భారతదేశం ప్రారంభం నుండి నేటి వరకు కొనసాగుతున్న చేదు వాస్తవం. 78 సంవత్సరాలుగా బీసీలు కోరింది ఒక్కటే,సమాన అవకాశాలు, తగిన రిజర్వేషన్లు, రాజ్యాంగబద్ధమైన రక్షణ. కానీ ప్రతి ఎన్నికల్లో పార్టీల హామీలు ఎన్ని ఉన్నా, బీసీల చేతికి వచ్చేది మాత్రం నిరాశే. బీజేపీ కూడా, కాంగ్రెస్ కూడా బీసీలపై చెప్పే ప్రేమ సభలలోనే ఉంటుంది,అసలు అమలు చేయాల్సినప్పుడు రెండు పార్టీలూ తమ నిజ స్వరూపం బయటపెడతాయి.

తెలంగాణలో ప్రత్యేకంగా చూస్తే పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. తెలంగాణ ఉద్యమం సమయంలో "సామాజిక తెలంగాణ" అనే నినాదం గట్టిగా వినిపించింది. బీసీలకు వాటా, ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం అన్న పదాలు అన్ని పార్టీల సభల్లో ప్రతిధ్వనించాయి. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత అది అధికార పార్టీల నోళ్లలోనుంచి ఆవిరైపోయినట్టయింది. బీసీల హక్కులు మళ్లీ పాత వాగ్దానాల్లోకి చేరిపోయాయి. ప్రజలు ఆశించిన సామాజిక తెలంగాణ, సమానత్వ తెలంగాణ ఇంకా కళ్లముందుకు రాలేదు. బీసీ వర్గాలు ఈ లోటును బాగా అర్థం చేసుకున్నారు . ఇప్పుడు బీసీల హక్కుల కోసం అమరుడు సాయి ఈశ్వర్ చారి మృతి ఆ బాధను మరింత తెలంగాణ బిసి సామాజిక వర్గాలలో బాధ వేసింది.

ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బీసీ వర్గాల్లో నిజమైన నమ్మకాన్ని, కొత్త ఆశను కలిగించింది. రాహుల్ గాంధీ వేదికమీద బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన రోజు, బీసీలు దాన్ని ఒక చారిత్రక హామీగా స్వీకరించారు. ఇంత పెద్ద వర్గానికి ఇంత పెద్ద హక్కు ఇవ్వడానికి ఒక జాతీయ పార్టీ మాట ఇచ్చిందంటే, అది ఒక కొత్త రాజకీయ దిశగా భావించారు. కాని ఆ రెండు సంవత్సరాల పాలనలో ఆ డిక్లరేషన్ ప్రతిధ్వని తప్ప మరేం మిగల్లేదు. మాటల మోత ఎక్కువైనా, అమలు మాత్రం పూర్తిగా లేనట్టే అయిపోయింది. కులగణన పేరుతో రూ.160 కోట్లు ఖర్చు చేశారు. ఇంటింటి సర్వే చేపట్టారు. కానీ ఆ డేటా నాణ్యతపై అనుమానాలు పెరిగాయి. దాన్ని న్యాయపరంగా ఉపయోగించగలమా అన్న ప్రశ్నలు రేకెత్తాయి. సర్వే చేసినంత మాత్రాన బీసీలకు తగిన రక్షణ రాలేదు. కమిషన్లు ఏర్పాటు చేసామని చెప్పినా వాటి పనితీరు పారదర్శకంగా లేకపోవడం, వాటి ఆధారంగా తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవడం బీసీలలో కోపాన్ని మరింత రగిలించింది.ఇక పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల విషయానికి వస్తే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల ఆగ్రహాన్ని అత్యంతంగా పెంచింది. ఇప్పటివరకు ఉన్న 24 శాతం రిజర్వేషన్లను ఎలాంటి ముందస్తు చర్చ లేకుండా, ఏ శాస్త్రీయ ఆధారాలు చూపకుండా 17 శాతానికి తగ్గించడం ఆశ్చర్యకరమైంది. "మాకు 42 శాతం ఇస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం.. 24 శాతాన్ని కూడా తగ్గిస్తుందా?" అని బీసీ వర్గాల్లో ప్రశ్నలు ఉవ్వెత్తున ఎగిశాయి. అసలే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కనపెడితే, ఇప్పటికే ఉన్న అవకాశాలను కూడా తగ్గించడం ఏమిటన్న కోపం బీసీ జనసమూహాల్లో కనిపిస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం ఈ నిర్ణయానికి ఎలాంటి సరిగ్గా సమాధానం ఇవ్వలేకపోతోంది. రిజర్వేషన్ల పెంపు ఎక్కడ? వాగ్దానాలు ఎక్కడ? జీవో 46 తీసుకొస్తూ బీసీల రాజకీయ భవిష్యత్తుకు తాళం వేసినట్టుగా వ్యవహరించడం ఎందుకు? అనే ప్రశ్నలు ప్రతి వేదికలో వినిపిస్తున్నాయి.

ఇక కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై మరో పెద్ద విమర్శ ఏమిటంటే వారి వైఖరిలో స్పష్టత లేదని. ఒకసారి 9వ షెడ్యూల్ పెడతామని అంటారు. తర్వాత రాజ్యాంగ సవరణే అవసరమని అంటారు. తరువాత ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెబుతారు. ఇదంతా గందరగోళపూరితం. అదే గందరగోళం న్యాయపరమైన సమస్యలను కూడా తెచ్చింది. కేసులు కోర్టుల్లో పెరిగాయి. రిజర్వేషన్లపై తీసుకునే నిర్ణయాలు చట్టపరంగా అడ్డంకులతో సతమతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విధానాలు నిజంగా బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్నాయా? లేక కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనా అన్న అనుమానం బీసీలలో బలపడింది. రాహుల్ గాంధీ అనేక సభల్లో "బీసీలు ఈ దేశానికి వెన్నెముక" అని మాట్లాడినప్పటికీ, పార్లమెంటులో బీసీల హక్కులపై ఒక్కరోజు కూడా మాట్లాడకపోవడం ఈ అనుమానాలను మరింత పెంచింది. కామారెడ్డి డిక్లరేషన్ నిజంగా అమలయ్యే హామీనా? లేక ఎన్నికల సమయంలో వేలాడదీసిన మరో ఎరమా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపై ఉన్న ప్రధాన చర్చ.

బీజేపీ కూడా బీసీలపై మాట్లాడే ప్రేమ కాంగ్రెస్ కన్నా తగ్గదు. ప్రధాని మోడీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని ప్రకటించుకుంటారు. అది బీసీలలో ఒక గర్వభావం కలిగించగల అవకాశం. కానీ ఆ అవకాశం వృధా అయింది. ఎందుకంటే బీసీల కోసం కేంద్రం ఇప్పటివరకు పెద్దగా ఏదీ చేయలేదు. బీసీ బిల్లు పార్లమెంటులో పెట్టలేదు. కేంద్ర బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు. రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఇవ్వలేదు. రాష్ట్రాల్లో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించలేదు. తెలంగాణ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలుగానీ బీసీ అంశంపై ప్రధానిని ఎదిరించలేదు. బీసీల హక్కుల కోసం ఏ పెద్ద ఉద్యమాన్ని మద్దతు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో బీసీలకు బీజేపీ చేసిన హామీలు కూడా కేవలం మాటలకే పరిమితమైపోయాయి.

బీసీల ఈ ఆవేదన మొత్తం ఇప్పుడు ఒక సంక్షోభస్థితిని సృష్టిస్తోంది. తెలంగాణలో బీసీలు తమను తాము మోసపోయినట్టుగా భావిస్తున్నారు. గతంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని పార్టీలు ఇప్పుడు మళ్లీ అదే హామీలతో ప్రజల ముందుకు వస్తే, బీసీలు వాటిని నమ్మాలా? లేక తిరస్కరించాలా? అన్న ఆలోచన బహిరంగంగా వ్యక్తమవుతోంది. "మాకు వాగ్దానాలు వద్దు%ా% మాకు హక్కులు కావాలి" అని బీసీ యువత, సంఘాలు,





మేధావులు చెప్పడం ఇప్పుడు ప్రతి ప్రాంతంలో వినిపిస్తోంది.

ఈ సందర్భంలో సాయి ఈశ్వర్ చారి చేసిన ప్రాణత్యాగం మరోసారి బీసీలను ఒకే వేదికపైకి తీసుకొచ్చింది. ఈశ్వర్ చారి మరణం కేవలం ఒక వ్యక్తిగత విషాదం కాదు,అది బీసీల సామూహిక బాధ, సామూహిక నిరసన, సామూహిక తిరుగుబాటుకు ప్రతీక. ఆయన మృతి బీసీలలో కొత్త ఆత్మగౌరవ ఉద్యమానికి పునర్నాంది పలికింది. ప్రజాసంఘాలు ఇప్పుడేచెబుతున్నాయి,అవసరమైతే తెలంగాణ ఉద్యమం తరహాలో మరొక సామాజిక ఉద్యమానికి సిద్ధపడతామని. ఇది కేవలం హెచ్చరిక కాదు, ఇది వాస్తవ ఆలోచనగా బీసీ యువతలో పెరుగుతోంది.బీసీలకు ఇప్పుడు కావలసింది మాటలు కాదు. ఎన్నికల సమయంలో ఇచ్చే వెలవెలబోయిన హామీలు కాదు. పోరాటాల్లో ప్రాణాలర్పించి గెలిచే హక్కులు కూడా కాదు. దయాదాక్షిణ్యంగా ఎవరో ఇచ్చే దానధర్మపు అవకాశాలు కానీ కాదు. బీసీలకు కావలసింది స్థిరమైన చట్టాలు, శాస్త్రీయ రిజర్వేషన్లు, రాజ్యాంగబద్ధ రక్షణ, స్పష్టమైన రాజకీయ భాగస్వామ్యం. ఇవే నిజమైన హక్కులు. ఇవే సమానత్వపు పునాదులు. ఇవే ప్రజాస్వామిక వ్యవస్థలో బీసీలను సుస్థిరంగా నిలబెట్టే బలమైన అస్త్రాలు.బీసీల హక్కులు ప్రభుత్వాల మనసు ఎప్పుడు లేస్తే అప్పుడు ఇచ్చే కరుణ ప్రసాదాలు కావు. అవి పోరాటంతో, సంఘటిత శక్తితో, స్పష్టమైన ప్రణాళికతో సాధించుకోవాల్సిన అవసర హక్కులు. తరతరాలుగా వచ్చిన అన్యాయాన్ని చెరిపేసే మార్గం మాటలతో రాదు. అది సంకల్పంతో, సామూహిక శక్తితో, స్పష్టమైన లక్ష్యంతోనే సాధ్యమవుతుంది.తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారి చేసిన త్యాగం ఎలా స్వరాష్ట్రానికి నాంది పలికిందో,ఇప్పుడు సాయి ఈశ్వర్ చారి చేసిన త్యాగం బీసీల న్యాయ హక్కుల కోసం కొత్త జ్వాలను రాజేసింది. ఈ త్యాగం బీసీలలో అసహనం, ఆవేదన, మరియు అందుకు మించి , స్పష్టమైన చైతన్యం పుట్టింది. ఇప్పుడు బీసీ సమాజం ప్రశ్నిస్తోంది,"మాటలు కాదు.. మాకు రాజ్యాంగ హక్కులు కావాలి.అసత్య వాగ్దానాలు కాదు.. మాకు రిజర్వేషన్ హక్కులు కావాలి.

మాకు సమానత్వం కావాలి."ఈ మాటల్లో వేదన ఉంది. నిజం ఉంది. దశాబ్దాలుగా పేరుకుపోయిన అన్యాయం ఉంది. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా బీసీ సమాజం, ఇప్పుడు తీర్మానించుకుంది, మోసపూరిత వాగ్దానాల రాజకీయాలకు తావు లేకుండా, రాజకీయ పార్టీల నుంచి వచ్చే విశ్వాసాల మీద నమ్మకం లేదు. అసలు నమ్మకం పోరాటంలో ఉంది, హక్కుల సాధనలో ఉంది, సంఘటిత శక్తిలో ఉంది.బీసీలకు ఇప్పుడు మిగిలిన ఒక్క దారి: మోసపూరిత రాజకీయాలను తిరస్కరించడం. న్యాయం వచ్చే వరకు ఉద్యమాన్ని వీడకపోవడం.

అవకాశం అడగకుండా హక్కుల కోసం నిలబడటం.ఇదే సమాజ మార్పుకు మొదటి అడుగు.ఇదే ఆత్మగౌరవానికి అసలు అర్థం.

78 ఏళ్ల స్వాతంత్రంలో బీసీ రిజర్వేషన్లు బిక్షమేసినట్టు అర కొర కో రా గా ఇచ్చినదే తీసుకుంటూ జీవించే రోజులూ పోయాయి. అభివృద్ధి, విద్య, ఉద్యోగాలు, రాజకీయాలుప్రతి రంగంలో బీసీలకు నిజమైన వాటా రావాలంటే కఠిన పోరాటం తప్పదని ఇప్పుడు ప్రతీ ఇంట, ప్రతీ ఊరు అర్థం చేసుకుంది. రాజకీయాల్లో బీసీల సంఖ్య పెరగడం కాదు, నిర్ణయాధికారంలో బీసీల ఉనికి పెరగడం ముఖ్యం అని ఇప్పుడు ఒక స్పష్టమైన అవగాహన రూపుదిద్దుకుంటుంది.బీసీ సమాజం నిలబడే రోజు వచ్చినప్పుడు మాత్రమే భారత ప్రజాస్వామ్యం పూర్ణ రూపం దాలుస్తుంది. సమానత్వం మాటలలో కాదు, ఆచరణలో కనిపించాలి.

అందుకోసం అవసరమయ్యేది దయ కాదు, దానం కాదు, ధైర్యం.హక్కుల కోసం తలదించకుండా పోరాడే ధైర్యం.

ఆత్మబలిదానాలు కాదు..ఆత్మగౌరవంతో హక్కులు సాధించే పోరాటమే శాశ్వత మార్పు తెస్తుంది.ఇదే బీసీల భవిష్యత్తు.ఇదే సమానత్వ భారతానికి తొలి నాంది.

# అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పరీక్షలను వాయిదా వేయాలి

**- డిసెంబర్ 14న సర్పంచ్ ఎన్నికల పోలింగ్ రోజు పరీక్షలు పెట్టడం సరికాదు.**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:** సర్పంచ్ ఎన్నికల రోజే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పరీక్షలు పెట్టారని వెంటనే ఈ పరీక్షలు వాయిదా వేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 14న రెండో విడత పంచాయతీరాజ్ ఎన్నికలు ఉన్నాయని అదే రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో ఏపీపీ రాత పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఎన్నికల రోజే పరీక్షలు ఉన్నందున వేలాది మంది గ్రామీణ ప్రాంత న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పరీక్షలను ఆపేసే విధంగా చర్యలు తీసుకోవాలని లింగం గౌడ్ కోరారు.

# చంద్ర నగర్ లో మున్సిపల్, జలమండలి అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:** సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని చంద్ర నగర్ లో మున్సిపల్ మరియు జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించడం జరిగింది. అక్కడ జరిగిన పనిని తెలుసుకుని వారికి కార్యచరణ నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి , మేనేజర్ కృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, ప్రస్తుత అధ్యక్షులు పవన్, రాజు, కాంగ్రెస్ నాయకులు మహేష్, శేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8 వెలుతురు:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో కూన మహా లక్ష్మి నగర్ లో 6 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డు పనులను డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తారని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ ఎన్నికైన నాటి నుండి డివిజన్ ను అన్ని రంగాలలో ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్, వెంకటేష్, మహంకాళి, దుర్గయ్య, శ్రీనివాస్, శివ,Kv రాజు మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8 వెలుతురు:** సూరారం డివిజన్ పరిధిలోని శివాలయం నగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సందర్శించారు. CSR ఫండ్స్ ద్వారా నిర్మాణంలో ఉన్న టాయిలెట్ బ్లాక్‌ను పరిశీలించి, పనుల నాణ్యతపై సూచనలు చేశారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ మరియు ప్రాథమిక పాఠశాలలో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.ఠస్కూల్‌లో వాలంటీర్ లేకపోవడం, అంగన్వాడీ సెంటర్‌లో మహిళా హెల్పర్ లేకపోవడం తదితర సమస్యలను విద్యార్థులు మరియు స్థానికుల నుంచి తెలుసుకున్నారు. ఈ విషయాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని భాస్కర్ తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా జరుగుతున్న నిర్మాణాల్లో నాణ్యతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాజశేఖర్ , స్థానిక నాయకులు డేవిడ్ , చంద్రశేఖర్, రవికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు మరియు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మినారాయణ



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8 వెలుతురు:** బాచుపల్లి లో అయ్యప్ప స్వామి మహపడి పూజా కార్యక్రమం కొమ్మ పవన్ కుమార్ కన్నె స్వామి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పూజా కార్యక్రమానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు సీనియర్ నాయకులు మరియు గుబ్బల లక్ష్మీనారాయణ పూజా కార్యక్రమం గురుస్వామి భాస్కర్ స్వామి మరియు ఈ కార్యక్రమంలో గన్ని,ప్రసాద్,ఎరుకల రాజేష్ స్వామి,చిన్న ముదిరాజ్ స్వామి,రాంపూర్ గౌరీష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం



**బషీర్ బాగ్ వెలుతురు 8 డిసెంబర్ :** భారత దేశాన్ని 2047 వరకు ఒక అవినీతి రహిత చదువుతో కూడిన ఆరోగ్య కరమైన దేశంగా తయారుచేయడమే లక్ష్యంగా విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ పనిచేస్తుంది అని ఫౌండర్ ప్రెసిడెంట్ డా. హరిచరణ్ అన్నారు.ఈ మేరకు ఓయూ లోని దూరవిద్య కేంద్రంలో విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ తెలంగాణ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవినీతిరహిత ఆరోగ్యకరమైన భారతదేశంగా తయారు చేస్తామని వార్షికోత్సవానికి వచ్చిన వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుణ్ణి దేశం కోసం ఆలోచించే విధంగా అభివృద్ధిలో భాగస్వాములు అయ్యే విధంగా వారిని తయారు చేస్తామని తెలిపారు. విజన్ 2047 అనేది మామూలు సోషల్ సర్వీస్ తో కాకుండా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చూడాలంటే ముఖ్యంగా మూడు లక్షణాలను కలిగి ఉండాలని లంచం లేకుండా, ఎడ్యుకేషన్ అభివృద్ధి చేసి, హెల్త్ కేర్ సిస్టం పెంపొందించాలని అన్నారు. ఈ మూడింటి పైన యువకులను, విద్యార్థులను భాగస్వాములు చేసి వాటికోసం ట్రైనింగ్ సెక్షన్స్, సెమినార్లు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేసుకుంటూ వెళతామని తెలిపారు. సమాజ సేవలో కమ్యూనిటీ కొరకు ఎవరైతే కృషి చేశారో అలాంటి వారిని గుర్తించి వారికి లైఫ్ టైమ్ అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.అందులో భాగంగా ఎంపీ అర్ కృష్ణయ్య, మందకృష్ణ మాదిగ,మాజీ మంత్రి అమర్ సింగ్ థిలావత్, ప్రముఖ న్యాయవాది కొండా లక్ష్మి కాంత్ రెడ్డి, సన్మానించారు.సామజికవేత్త డా.డి. రాజ్ కుమార్ జాదవ్ ను సర్వీస్ బియాండ్ స్టెతస్కోప్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. హరిచరణ్ అధ్యక్షత వహించగా ఆర్.కృష్ణయ్యతో పాటు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మెన్ ప్రో.వి. బాలకృష్ణారెడ్డి, కర్ణాటక కేంద్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొ. బట్టు సత్యనారాయణ ప్రత్యేక అతిథిగా వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పేదరికం నిర్మూలనతో పాటు పౌరులకు మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారించడానికి కీలకమైన సామాజిక అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి వికసిత్ భారత్- 2047 తోడ్పడుతుందన్నారు. విజన్-2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ వికసిత్ భారత్-2047 సాధిం చడానికి తమ వంతు చేస్తున్న కృషి అభినందనీయమ న్నారు. వి. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాం గమే మనకు అత్యున్నతమని, దానికి అనుగుణంగానే పారిశ్రామిక, ఆర్థిక ప్రగతి, మెరుగైన విద్య, ఆరోగ్య భారత్ కోసం విజన్-2047 ప్రణాళికలు రూపొందించి, కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా. పుట్ట పాండు రంగయ్య, సమన్వ య కార్యదర్శి జి.విజయ హరిచరణ్, కోశాధికారి నల్లారి రాజేందర్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మరియు డాక్టర్ శివరాజు,డాక్టర్ విశ్వనాథ్,సుధాకర్, విజయేందర్ రెడ్డి, సాయి, సూరి,అరవింద్, గోవర్ధన్ రెడ్డి,హరి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్‌లో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సమీక్షా సమావేశం

**- పెండింగ్ పనులపై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ శాఖతో మంతనాలు**



చిల్కానగర్, డిసెంబర్ 8 వెలుతురు : చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్‌లో కొనసాగుతున్న పెండింగ్ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో జరిగిన ఈ సమావేశంలో పనుల పురోగతిని వివరంగా పరిశీలించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రతి పనికి నూతన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖకు కార్పొరేటర్ సూచించారు. టెండర్ పూర్తైన పనుల విషయంలో ఇనాగ్రేషన్ అనంతరం వెంటనే పనులు ప్రారంభించేలా కాంట్రాక్టర్లను చురుకుగా వ్యవహరింపజేయాలని ఆమె ఆదేశించారు. అలాగే సాంక్షన్ అయిన కొత్త పనుల విషయంలో ఆలస్యం లేకుండా ఇనాగ్రేషన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. సమీక్షా సమావేశంలో డీఈ వెనెల్ గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ పాల్గొన్నారు.

# గ్లోబల్ స్థాయిలో తెలంగాణ రాష్ట్రాన్ని హైదరాబాద్ నగరాన్ని నిలిపిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది..

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం "**



**కూకట్ పల్లి డిసెంబర్ 8 వెలుతురు:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచిందనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, నేరేడ్కో తెలంగాణ ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో చారిత్రాత్మక అడుగుగా నిలిచిందనీ తెలంగాణ రైసింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్లోబల్ సమ్మిట్ ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు మొత్తం 44 దేశాల నుండి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరు కావడంతో తెలంగాణ గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతోంది. ఈ సందర్భంగా వ్యాపారవేత్త డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ మహత్తర అంతర్జాతీయ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు దక్కడం నాకు గొప్ప గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ ప్రగతికి ఓ శక్తివంతమైన వేదికగా నిలుస్తుంది " అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది అన్నారు. రాష్ట్రం ప్రకటించిన " తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్యాలను సాకారం చేయడానికి ఈ కార్యక్రమం కీలకమైన పాత్ర పోషించనుందని, ఈ సమ్మిట్ కు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తెలంగాణ నేరేడ్కో అధ్యక్షులు మేక విజయ్ సాయి, శ్రీధర్ రెడ్డి, చలపతి రావు, డా.సత్యం శ్రీరంగం, సునీల్ చంద్రారెడ్డి, కృష్ణ రెడ్డి, మోడీ బిల్డర్ అశోక్, తెలంగాణ నేరేడ్కో ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామధేనువుగా మారిన కూకట్‌పల్లి

**- అభివృద్ధిలో మాత్రం వెనకపడేశారు: కవిత**



**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):** హైదరాబాద్‌కు కూకట్‌పల్లి కొందరికి కామధేనువుగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో పర్యటించిన కవిత... వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ పర్యటన సాగుతోందన్నారు. ఇక్కడ 2 వేల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రభుత్వం అమ్మిందని... కానీ కూకట్‌పల్లి నియోజకవర్గం కోసం కనీసం రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ అని గొప్పగా పెడుతున్నారని.. కానీ కూకట్‌పల్లిలో కనీస వసతులు లేవన్నారు. ఇక్కడ ఒక్క స్టేడియం కూడా లేదని విమర్శించారు. అసలు హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉందన్నారు. కూకట్‌పల్లి అంటే ఒక మిని ఇండియా మాదిరిగా ఉందన్నారు. కానీ ఇక్కడ పేదవాళ్లు రెంట్‌కు ఇళ్లు తీసుకునే పరిస్థితి కూడా లేదని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతున్నారని.. ఓట్లు లేనప్పుడు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవటం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పాలక పక్షం పట్టించుకోవటం లేదని.. ప్రతిపక్షం అడగటం లేదన్నారు. అందుకే జాగృతి బాధ్యతను భుజాన వేసుకొని ప్రశ్నిస్తోందని తెలిపారు. కూకట్‌పల్లిలో భూములు అమ్మేదే కాదు.. ఇక్కడ అభివృద్ధిపై కాంగ్రెస్ శ్రద్ధ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

## 2026 సంవత్సర సెలవులు జాబితా విడుదల

**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి సంబంధించిన సెలవుల వివరాలు విడుదల చేసింది. వచ్చే ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 27 సాధారణ సెలవులు , 26 ఐచ్ఛిక సెలవులను ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశాల మేరకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 2026 సంవత్సరంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు అధికారిక ఉత్తర్వులలో పేర్కొన్న మొత్తం 27 సాధారణ సెలవు దినాలలో మూసివేయబడతాయి. దీంతో పాటు ప్రతి నెలలోని ఆదివారాలు, రెండవ శనివారాలు యథావిధిగా సెలవు దినాలుగా కొనసాగుతాయి.

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సాధారణ సెలవులు..
సంక్రాంతి (జనవరి 15),
గణతంత్ర దినోత్సవం (జనవరి 26)
హోలీ (మార్చి 3)
ఉగాది (మార్చి 19)
ఈదుల్ ఫితర్/రంజాన్ (మార్చి 21)
శ్రీ రామ నవమి (మార్చి 27)
డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14)
ఈదుల్ అజహా/బక్రీద్ (మే 27)
బోనాలు (ఆగస్టు 10)
స్వాతంత్య్ర దినోత్సవం (ఆగస్టు 15)
వినాయక చవితి (సెప్టెంబర్ 14)
విజయ దశమి/దసరా (అక్టోబర్ 20)
దీపావళి (నవంబర్ 8)
క్రిస్మస్ (డిసెంబర్ 25).

# యువతిని హత్య చేసిన దుండగుడు

**- పెళ్లికి ఒప్పుకోలేదన్న కసితో కిరాతకంగా హత్య**

**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):** హైదరాబాద్ ముషీరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. పెళ్లికి ఒప్పుకోవడం లేదని ఓ యువతిని ఆమె తల్లి ముందే దుర్మార్గుడు కిరాతకంగా హత్య చేసి పారిపోయాడు. వారాసిగూడ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ ఇంటర్ విద్యార్థిని (18) దారుణ హత్యకు గురైంది. మేనమామ వరసయ్యే యువకుడు యువతి తల్లి కళ్లముందే కత్తితో ఆమె గొంతు కోసి హత్య చేశాడు. ఈ దారుణానికి పాల్పడిన యువకుడు.. ఘటనాస్థలిలోనే కత్తి, సెల్‌ఫోన్ వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న వారాసిగూడ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఇటీవల ఆ ఇద్దరు యువతీయువకులకు పెద్దలు పెళ్లి నిశ్చయించారు. ఆ తర్వాత వారి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. తన మాట లెక్కచేయట్లేదని కోసం పెంచుకున్న యువకుడు.. మాట్లాడతానంటూ ఇంటికి వచ్చి.. ఆమె తల్లి ముందే గొంతుకోసి పరారయ్యాడు. క్లూస్ టీం, పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# అందరూ కలసి వస్తే ఫ్యూచర్ సీటీ అద్భుతం

**- నటుడు నాగార్జున వ్యాఖ్యలు**

**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):** గ్లోబల్ సమ్మిట్‌లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, అక్కినేని నాగార్జున సమ్మిట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరూ ఒకే కారులో అక్కడికి వచ్చారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు భట్టి విక్రమార్క, నాగార్జున. సల్మాన్ ఖాన్ తదితరులు కూడా హాజరయ్యారు. అనంతరం మీడియాతో నాగార్జున మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. 50 ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటున్నామని.. ఇక్కడ వాతావరణం బాగుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్నపూర్ణ స్టూడియో ఉందని.. ఫ్యూచర్ సిటీలో మరో స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ ప్రముఖులు కలిసి ముందుకు రావడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. అందరూ కలిసి వస్తే ప్రపంచ వ్యాప్త ఫెసిలిటీస్‌తో పెద్ద నిర్మాణం చేయవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఫ్యూచర్ సిటీ ఆలోచన బాగుందని నటుడు నాగార్జున ప్రశంసించారు. పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ సదస్సు జరగుతోంది. వివిధ రంగాల ప్రతినిధుల బృందాలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహం ఆవిష్కరించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఈ సదస్సుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నటుడు నాగార్జున హాజరయ్యారు. ఈ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి.

# చెరువు శిఖంలో 5 ఎకరాల కబ్జాకు విముక్తి

**- ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన హైడ్రా**

**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):** హైదరాబాద్ మహానగరంలోని మియాపూర్‌లో భారీ స్థాయి భూకబ్జాలను అడ్డుకుని ప్రభుత్వ ఆస్తిని హైడ్రా కాపాడింది. సుమారు రూ.600 కోట్ల విలువ గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి పూర్తిగా స్వాధీనం చేసింది. ఈ కబ్జాలు మియాపూర్ ముక్తామహబూబ్ కుంటకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 44/5లోని కుంట భూభాగంలో ఈ కబ్జా చేసుకుంది. కబ్జా చేయడానికి కబ్జాదారులు దానిని 44/4 సర్వే నెంబర్‌గా చూపించి అక్రమ మార్పులు చేసినట్లు హైడ్రా దర్యాప్తులో బయటపడింది. కుంట కట్టపై దాదాపు 200 మీటర్ల మేర 18 షెడ్లను ఏర్పాటు చేసి నెలకు 50 వేల చొప్పున అద్దె వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. అదేకాకుండా ఖాళీ స్థలాన్ని ప్రైవేట్ బస్సు పార్కింగ్ కోసం ఉపయోగించి నెలకు 8 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు హైడ్రా అధికారుల దర్యాప్తులో బయటపడింది. కబ్జాదారుల వద్ద భూమికి సంబంధించిన ఏ పత్రాలు లేవని నిర్ధారించడంతో హైడ్రా క్షణమే చర్యలకు దిగింది. అక్రమంగా నిర్మించిన అన్ని షెడ్లను తొలగించి, భూభాగం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తిని రక్షించింది. కూన సత్యం గౌడ్, బండారి అశోక్ ముదిరాజ్ ఈ కబ్జాలకు ప్రధాన కారకులు అని హైడ్రా గుర్తించింది. వీరి వెనుక కొన్ని బడా బాబుల మద్దతు ఉన్నట్టు కూడా అధికారులు అనుమానిస్తున్నారు.

# “విద్యా వికాస్” ఉపకార వేతనాలు పంపిణీ

**- గుడి మల్కాపురంలో విద్యా వికాస్ ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ గోలి శ్రీనివాస్**





**సంస్థాన్ నారాయణపురం వెలుతురు డిసెంబర్ 08:**
జీవితాలను మార్చేది చదువేనని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సంస్థాన్ నారాయణపురం ఎంఈఓ గోలి శ్రీనివాస్ ఉద్బోధించారు. భారత్ వికాస పరిషత్ కొమరం భీమ్ శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపురంలోని జేవియర్ స్కూల్ లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రూ.5000 చొప్పున 8 కుటుంబాలకు విద్యా వికాస్ ఉపకార వేతనాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, విద్యార్థికి లక్ష్యం, క్రమశిక్షణ ముఖ్యమని తెలిపారు. భారత్ వికాస పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పసుపులేటి నరేందర్ మాట్లాడుతూ, వివిధ కారణాలతో తండ్రులను కోల్పోయిన 600 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఏడాదికి రూ 5000 చొప్పున విద్యా వికాస్ ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. భారత్ వికాస పరిషత్ ద్వారా స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులకు సంస్కారం, సేవ నేర్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఏటా 2500 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, విద్యార్థులకు వీల్ చైర్స్ అందిస్తున్నామని, రోగులకు చౌక ధరలో జెనరిక్ ఔషధాలు సరఫరా చేస్తున్నామని, డయాగ్నస్టిక్స్ పరీక్షలు చేయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి కొమరం భీమ్ శాఖ అధ్యక్షుడు చికూరి వెంకటేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. చిమిరియాల మాజీ సర్పంచి స్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి ప్రగతి పథకం లో ఏపూర్ గ్రామాన్ని చేసి చూపిస్తా

**- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాలెం మహేష్ గౌడ్**




**చిట్యాల డిసెంబర్ 08 ( వెలుతురు ):**
చిట్యాల మండలంలో ఏపూర్ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పాలెం మహేష్ గౌడ్ సర్పంచ్ గా బరిలో నిలబడ్డారు వారి ఉంగరం గుర్తు మీద ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని నాతో పాటు వార్డ్ నెంబర్లు కూడా అందరం కలిసి సోమవారం నాడు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామంలో ఉన్న అన్ని వర్గాల పేద ప్రజలందరికీ నిరంతరం సేవ చేస్తానని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ఎవరికి ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలాగా మా కుటుంబ సభ్యులాగా కాపాడుకుంటానని అన్నారు అలాగే తనను సర్పంచిగా గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు నన్ను గెలిపించుకుని ఆశీర్వదించడానికి గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నారు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ బరిలో ఉన్నామని తెలిపారు ముఖ్యంగా మహిళలు యువకుల ముందుండి గెలిపించి భారీ మెజార్టీతో ఇవ్వాలని కోరారు గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు నచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతూ అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాను అని తెలిపారు.

# పలు గ్రామాలలో మునుగోడు ఎమ్మెల్యే ప్రచారం



**మునుగోడు డిసెంబర్ 08 వెలుతురు:**
మునుగోడు మండలంలోని సింగారం, ఊకోండి, పులిపలుపుల, కొరటికల్ గ్రామాల్లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచిన గ్రామాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యత తనదే అని అన్నారు.

## పోచంపల్లి మండలం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఏమ్మెల్యే కుంభం

**పోచంపల్లి వెలుతురు డిసెంబర్ 8 :**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం లో భాగంగా సోమవారం రోజున జలాల్ పూర్,మోహన్ నగర్, హైదర్ పూర్,బీమనపల్లి గ్రామంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



# కొమ్మాయిగూడెం అభివృద్ధి నా ధ్యేయం

**- కొమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి.**
**- గ్రామంలో సోలార్ సిస్టం కరెంటు ఏర్పాటు చేయిస్తా**
**- స్ట్రీట్ క్లీనింగ్ మిషన్ ఏర్పాటు చేయిస్తా**



**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 08:**
మండలం కొమ్మాయిగూడెం గ్రామం కన్నతల్లికి సేవ ఉన్న ఊరుని అభివృద్ధి చేయడంలో కంకణ బద్ధుడనై ఉన్నాను. కొమ్మాయిగూడెం ప్రజలు పెద్దలు అందరూ అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధికి పాటుపడతాను,యువత ఉపాధి ఏర్పాటు కోసం వివిధ రకాల కంపెనీల్లో వారి యొక్క విద్యార్హతను బట్టి మౌలిక సదుపాయాలను వివిధ రకాల కంపెనీలో ఉద్యోగాలు కల్పిస్తా,చదువుకున్న మహిళలకు ఏఐ కంప్యూటర్ శిక్షణ ఇప్పిస్తా గ్రామంలో మా పెద్దలు ప్రైమరీ స్కూలుకు రెండు ఎకరాల స్థలం ఇచ్చినారు.మా తండ్రి హైస్కూల్ కు మూడు ఎకరాల సొంత స్థలం ఇవ్వడం జరిగింది. క్రీడా ప్రాంగణం కోసం 30 గుంటల స్థలం ఇవ్వడం జరిగినది.గ్రామంలోని యువకులకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తా,రైతులకు పర్మినెంట్ కళ్ళం ఏర్పాటు చేయిస్తా,ఎస్సీ సోదరులకు సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చుతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తా,మినీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా,గ్రామంలో పర్మినెంట్ మంచినీటి సౌకర్యం,గ్రామంలో మొక్కలను విరివిగా నాటడం జరుగుతుంది. కొమ్మాయిగూడెం టు వెలిమినేడు బిటి రోడ్డు ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఏర్పాటు చేయిస్తా,కొమ్మాయిగూడెం నుంచి చెరువు మీదుగా చిట్యాల రోడ్డుకు వెళ్లే మార్గంలో ఐదు ఫీట్ల హైట్ వచ్చే విధంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేయిస్తా,గత 30 సంవత్సరాల నుంచి ప్రైమరీ స్కూల్లో వాలంటీర్ టీచర్ ను ఏర్పాటు చేయించిన, గ్రామంలో మొదటి నుండి చివరి వరకు ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో సిసి రోడ్డు వేయించి సెంటర్ లైట్ సిస్టం ఏర్పాటు చేస్తా,రోడ్డుకు ఇరువైపులా గ్రామంలో ప్రతి గల్లీకి సీసీ రోడ్డు ఏపిస్తా,ఇందిరమ్మ ఇండ్లకు ఇండ్ల స్థలం లేని వారికి 50 గజాల చదరపు స్థలం ఇవ్వడం జరుగుతుంది.శివాజీ యూత్ మినీ స్టేడియం ఏర్పాటు చేసి వారికి మూడు గుంటల స్థలం ఇవ్వడం జరిగింది.గ్రామంలో మాదకద్రవ్యాలను అరికట్టడం జరుగుతుంది. మహిళా సంఘాల వారికి ఎమ్మెల్యే సహకారంతో సంఘం భవనం నిర్మాణం అదనపు ఖర్చులు అయితే సొంతంగా భరిస్తా,లారీ డ్రైవర్ అసోసియేషన్ వారికి 100 గజాల చదరపు స్థలం ఇవ్వడం జరిగింది వారికి సొంతంగా భవనం ఏర్పాటు చేస్తా,రజక సోదరులకు మడేల్ గూడెం నిర్మాణం కోసం 200 చదరపు గజాల భూమి విరాళంగా ఇవ్వడం జరిగింది కొమ్మాయిగూడెం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ఉండే విధంగా చేస్తానన్నారు.




# దత్తాయపల్లిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జేరిపోతుల కరుణాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**- ముమ్మర ప్రచారం నిర్వహించిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు డిసెంబర్ 8 :**
తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యువకుడు విద్యా వంతుడు జేరిపోతుల కరుణాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ముమ్మర ప్రచారం నిర్వహించినట్లు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బాగంగా సోమవారం నాడు గ్రామంలోని ఇంటింటికి తిరిగి యువకులను,మహిళలను ప్రజలను కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యువకుడు విద్యా వంతుడు జేరిపోతుల కరుణాకర్ ను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ రథ సారథి బీర్ల ఐలన్న గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందించాలని కృషి చేస్తుందని పేర్కొన్నారు అందుకే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినే గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని చెప్పారు




# ననం కృష్ణ ను భారీ మెజారిటీ తో గెలిపించాలి

**- పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్**

**భువనగిరి వెలుతురు డిసెంబర్ 8 :**
సోమవారం రోజున భువనగిరి మండలం బండ సోమారం ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడు తు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు క్రింద 110 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగింది అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్. ఈరాపాక నర్సింహా పిట్టల బాలరాజు పడిగేలా ప్రదీప్ బింగి నరేష్ తదితరులు పాల్గున్నారు

# చోల్లేడు లో చిరుత సంచారం



**మునుగోడు డిసెంబర్ 08 వెలుతురు:**
మునుగోడు (మం) చొల్లేడు గ్రామంలో చిరుత కలకలం.ఊరి శివారులోని ఓ పత్తి చేను వద్ద చిరుత సంచారం పత్తి కోసే క్రమంలో కూలీల కంట పడ్డ చిరుత.చిరుత పరుగులను మొబైల్ లో బంధించిన ఓ కూలీ. చిరుత సంచారంతో గ్రామంలో భయం భయం.చిరుత సంచారాన్ని ధృవీకరించని అటవీ శాఖ అధికారులు.వాటి పాద ముద్రలు కోసం పరీక్షతున్న అధికారులు

# బీసీల రిజర్వేషన్లకు సాయి ఈశ్వర్ చారి ఆత్మ బలిదానం నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వబ్రాహ్మణుల నిరసన

**భువనగిరి వెలుతురు డిసెంబర్ 8 :**
సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి సాయి ఈశ్వరా చారి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలుకై క్యూ న్యూస్ మల్లన్న ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలని సతీమణి కి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ తో భువనగిరి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఇటుకల దేవేందర్ చారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాసచారి కోశాధికారి మునిగంటి సాయికాంత్ ఆల్ ఇండియా సీసీ నెంబర్ శ్రీకాంతచారి యాదాద్రి జిల్లాస్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి తంగళ్లపల్లి గిరిధరచారి విశ్వకర్మ ఐక్య సంఘం దేవరకొండ నర్సింహా చారి చోళ్లేటి గోవర్ధన చారి విశ్వబ్రాహ్మణులతో పాటు అనేక కుల సంఘాల ముఖ్య నాయకులు పాల్గొని అమరవీళ్ల స్థూపం దగ్గర శ్రద్ధాంజలి ఘటించి సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# వ్యక్తులు శాశ్వతం కాదు, పదవులు శాశ్వతం కాదు, మనం చేసే అభివృద్దే శాశ్వతం

**- పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి, పార్టీలకతీతంగా అందరికి సహాయం చేసే గుణం ఉండాలి**
**- ఎన్నికలప్పుడే పార్టీలు ఎన్నికల తర్వాత అభివృద్ధి, సహాయం**
**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**







**గట్టుప్పల్ వెలుతురు డిసెంబర్ 08:**
గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ప్రచార సరళిని పరిశీలించడానికి వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు చండూరు మండలం లోని పలు గ్రామాల ప్రజలు... స్థానిక రాజకీయ సమీకారణాలలో భాగంగా మిత్రపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను వార్డ్ మెంబెర్లను గెలిపించాలని కోరారు.. గట్టుప్పల్ మండలం తో పాటు చండూర్ మండలం లోని పలు గ్రామాలలో పర్యటించి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమావేశాలు నిర్వహించారు.. అందరూ సమన్వయంతో సమిష్టిగా కృషిచేసి సర్పంచులను వార్డ్ మెంబర్లను గెలిపించుకోవాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు... స్వాతంత్రం వచ్చిన నాటినుండి ఇప్పటివరకు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 31 సబ్ స్టేషన్లు వస్తే... ఈ రెండు సంవత్సరాల్లోని 24 సబ్ స్టేషన్లు తీసుకొచ్చామని అన్నారు. గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పే విధంగా తాగుడుకు బానిసలు కాకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వైన్ షాపులను ఒంటిగంట తర్వాతే తెరిచే విధంగా



చర్యలు తీసుకున్నామన్నారు.. రాబోయే కాలంలో చర్లగూడెం రిజర్వాయర్ పనులు పూర్తి చేసుకొని నియోజకవర్గంలో మొత్తం సస్యశ్యామలం చేసుకుంటామని అన్నారు... ఎన్నికలప్పుడే పార్టీలు అని ఎన్నికలు అయిపోయాక పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకుని, ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేసుకోవాలన్నారు... నేను ఓట్ల కోసం పనిచేసే మనిషిని కాదని ప్రజల కోసం పనిచేసే మనిషినని మునుగోడు నియోజకవర్గానికి 60 కోట్ల రూపాయల విద్యుత్ అభివృద్ధి నిధులు తీసుకొచ్చానని గుర్తు చేశారు...

# చెరుకు రైతుల కోసం ట్రైడెంట్ చక్కెర కర్మాగారం తక్షణం ప్రారంభించాలి

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం డిమాండ్....**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**

జహీరాబాద్ నియోజకవర్గంలో చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గంభీరంగా ఉన్నాయని, వారి ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో చెరుకు ప్రధాన పంటగా ఉండి, మొత్తం ఎనిమిది మండలాల్లో సుమారు 26,000 ఎకరాలకు పైగా చెరుకు సాగు జరుగుతోందని, దాదాపు 10,000ల రైతు కుటుంబాలు ట్రైడెంట్ చక్కెర కర్మాగారం మీదే ఆధారపడి ఉన్నారని వెల్లడించారు. ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా చెరుకు దిగుబడి తగ్గి, రైతులకు తీవ్రమైన నష్టాలు వాటిల్లాయని నరోత్తం ఆందోళన వ్యక్తం చేశారు. పండించిన చెరుకును ఎక్కడ ఉంచాలి, ఎక్కడ విక్రయించాలి అన్న సందిగ్ధంలో రైతులు రోజూ అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇంకా ప్రభుత్వం ఇప్పటివరకు సరైన మద్దతు ధర ప్రకటించకపోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. దళారుల దోపిడీ పెరిగి, రైతులు నష్టపోతుండటం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కర్మాగారాన్ని తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, నేటికీ ఎలాంటి స్పందన చూపకపోవడం అత్యంత దురదృష్టకరమని నరోత్తం విమర్శించారు. ఇది ప్రజలను మోసగించడం తప్ప మరోదేమీ కాదన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు ముందుకు రాకపోతే ప్రభుత్వం స్వయంగా ముందడుగు వేసి ట్రైడెంట్ కర్మాగారాన్ని ప్రారంభించడంతో పాటు, రైతుల ప్రయోజనాల కోసం తక్షణం మద్దతు ధర ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్తూర్ బి. చక్కెర కర్మాగారాన్ని కూడా ప్రభుత్వం స్వయంగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి. నర్సింలు, శికారి గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి





**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 08 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి లింగాపూరం రజిత వినయ్ ని ఆదరించి గెలిపించాలని వినయ్ అన్నారు. సోమవారం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ఎంపీ సురేష్ శేట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారం తీసుకుంటానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ముఖ్యంగా గ్రామంలో రోడ్లు,డ్రైనేజీ మౌలిక వస్తుంద కల్పనకు కృషి చేస్తానన్నారు.

# అవకాశం ఇయ్యండి అభివృద్ధి చేస్తా



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 08 :**

సంగారెడ్డి జిల్లా :- అవకాశం ఇయ్యండి అభివృద్ధి చేస్తానని నిజాంపేట్ మండల్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మహిపాల్ అన్నారు. సోమవారం గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తారని యువకుడిని అయిన తనను గెలిపించి ఆశీర్వదించాలని చెప్పారు. ముఖ్యంగా ముఖ్యంగా గ్రామంలో రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులకు కల్పినకు కృషి చేస్తా అని చెప్పారు. కాంగ్రెస్ పెద్ద సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని అన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా

**- చౌకంపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సంతోష్ కుమార్ దేశముఖ్**



**చౌకంపల్లి వెలుతురు డిసెంబర్ 08:**

గ్రామ అభివృద్ధి కోసం ,ప్రతి ఇంటి అవసరం కోసం , ప్రతి ఇంటి భవిషత్తు కోసం, ముందుకు వచ్చానని చౌకన్పల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సంతోష్ కుమార్ దేశముఖ్ తెలిపారు . రాజకీయస్వార్థం కోసం కాదని గ్రామ అభిరుద్ధి కోసం ఈ ఎన్నికలో బారిలో దిగానని తెలిపారు.యువతకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు ,మౌళిక వసతులా పై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తానని హామీ ఇచ్చారు.గత 5 సంవత్సరాలుగా ప్రజా సేవ చేస్తూ వస్తున్నానని అని తెలిపారు

## నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఎంత ముఖ్యమో

# ప్రతి గ్రామానికి సర్పంచ్ అంతే ముఖ్యం

**- కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్, వార్డ్ నెంబర్లను గెలిపించండి గ్రామాభివృద్ధికి తోడ్పడండి**

**- సర్పంచ్ లను గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత నాది**

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు డిసెంబర్ 08:**

మునుగోడు మండలంలోని సింగారం, ఊకొండి, పులిపలుపుల, కొరటికల్ గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళని పరిశీలించి ఆయా గ్రామాల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు ప్రజలతో మమేకమయ్యారు





గౌరవ మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల గుర్తులపై ఓటేసి గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులను కోరారు... మొదట సింగారం గ్రామానికి చేరుకుని గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను త్వరలోనే అభివృద్ధి చేస్తామని గ్రామంలోని ప్రధాన రోడ్డు వెడల్పు నిర్మాణం చేపడతామన్నారు... అనంతరం ఊకొండి గ్రామానికి చేరుకొని గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు కూడా గత ప్రభుత్వాలు ఇవ్వలేకపోయామని ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు.. గతంలో రేషన్ బియ్యం తినలేక అమ్ముకునే వారిని ఇప్పుడు ప్రతి ఒక్కరూ రేషన్ ద్వారా ఇచ్చే సన్నబియ్యాన్ని వండుకొని తింటున్నారని గుర్తు చేశారు.. ఉకొండి నుండి తాళ్ల వెల్లంల వరకు రోడ్డు వెడల్పు పనులు చేపడతామని, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీటి ని తీసుకొచ్చే కాల్వ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు...

పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్యా వాలంటీర్లకు సొంతంగా 40000 రూపాయలు ప్రతినెల అందిస్తున్నాను పులిపలుపుల గ్రామానికి నాకు ఆత్మీయ అనుబంధం ఎక్కువని, పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్య వాలంటీర్లకు ప్రతినెల 40 వేల రూపాయల వేతనం సొంతంగా ఇస్తున్నానని ఈ గ్రామంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడిని నిర్మించి ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా చేస్తానన్నారు... బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి తన సొంత డబ్బులతో కాల్వ తవ్వించి పులిపలుపుల చెరువులోకి నీటిని తరలించామన్నారు... కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందడం తో పాటు పులిపలుపుల గ్రామస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు...

రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి వచ్చాయి

ఈ రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి తీసుకొచ్చానని, రాబోయే రోజుల్లో గ్రామాలలో కరెంటు సమస్యలు ఉండకుండా అదనంగా 24 సబ్ స్టేషన్ లను మంజూరు చేయించాను అన్నారు.. కొరటికల్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో జాబితా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తను బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించండి అని కోరారు..

# సన్మానించిన కురుమ సంఘం యువకులు

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 08 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా మండలం కారముంగి గ్రామం కురుమ సంఘం ఆధ్వర్యంలో గౌరవ డాక్టర్ పొందిన డాక్టర్ డి ఓం ప్రకాష్ గారిని మరియు ఆర్మీ జవాన్ ఇటీవలే ఆర్మీ శిక్ష పూర్తి చేసుకుని గ్రామానికి రావడం ఇద్దరినీ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమము లో డాక్టర్ డి ఓం ప్రకాష్ మాట్లాడుతూ సమాజ సేవలో యువత ముందడుగు వేసి దేశ సేవకై, దేశరక్షణ,జాతీయత కోసం యువతి యువకులకు ఎల్లప్పుడు ముందు ఉండాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు నాగల్గిద్దా మండలం కురుమ సంఘం అధ్యక్షులు శ్రావణ్ కురుమ, నాగల్గిద్దా మండలం కురుమ సంఘం కార్యదర్శి సిద్ధప్ప కురుమ, కారముంది కురుమ సంఘం అధ్యక్షులు జగన్నాథ్ కురుమ, ఉపాధ్యక్షులు నర్సప్ప, గ్రామ కురుమ సంఘం నాయకులు మేత్రి మణికప్ప, మేత్రి షేకప్ప, మేత్రి తుకారం,రాజు, ప్రకాష్, రమేష్, జ్ఞానోబా, గోవింద్ మడివాల్, బీరప్ప, సిద్ధప్ప, మల్లప్ప మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గడ్డం జనార్ధన్ ఘన విజయం

**రెండవసారి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గడ్డం జనార్ధన్...**

**శాలువాతో సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి రమేష్ బాబు, సహాయ ఎన్నికల అధికారి కోడిపాక నాగరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మొత్తం 2006 ఓటర్లలో 1497 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎన్నికల ఫలితాల్లో గడ్డం జనార్ధన్ 1041 ఓట్లు సాధించి దార శ్రీనివాస్‌పై 606 ఓట్ల భారీ మెజార్టీతో విజేతగా నిలిచారు. దార శ్రీనివాస్‌కు 435 ఓట్లు లభించగా, రిజెక్ట్ అయిన ఓట్లు 21 ఉండగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. రెండవసారి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గడ్డం జనార్ధన్‌కు సంఘ సభ్యులు శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ, జహీరాబాద్ పద్మశాలి సంఘ అభివృద్ధికి, ముఖ్యంగా మార్కండేశ్వర మందిర్ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికలలో శ్రమించిన ప్రతి ఒక్క సంఘసభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సోమచంద్రశేఖర్, రంగ అరుణ్, దండి విట్టల్, అప్పం శ్రవణ్, పండల జగదీష్, రాములు నేత, కొండా శివరాజ్, పండాల రమేష్, పండాల కృష్ణ, కె. లక్ష్మణ్, అప్పం రమేష్, ప్రభు, గడ్డం పాండు, విజయ్, అప్పం శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో భారీగా గంజాయి పట్టివేత

**- అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.15 కోట్ల విలువ**

**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**

దేశ రాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు సోమవారం భారీగా విదేశీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల లగేజీ బ్యాగుల్లో దాచిపెట్టి గంజాయిని తరలించే ప్రయత్నం చేస్తుండగా కస్టమ్స్ సిబ్బంది గుర్తించారు. అధికారులకు స్కానింగ్ సమయంలో అనుమానం రావడంతో ఆ ఇద్దరి బ్యాగులను సోదా చేయగా అందులో పెద్ద మొత్తంలో గంజాయి బయటపడింది. అధికారులు స్వాధీనం చేసుకున్న విదేశీ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో దాదాపుగా రూ.15 కోట్లు విలువ ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గంజాయిని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించిన కేటుగాళ్లను అధికారులు అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. విదేశీ మార్గాల ద్వారా డ్రగ్స్ రవాణా పెరుగుతున్న నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌లో తనిఖీలను మరింత కఠినతరం చేసినట్లు కస్టమ్స్ వర్గాలు వెల్లడించాయి.

# ఏకగ్రీవంగా ఎన్నికైన పడియాల్ తండా సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు





**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 08:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం పడియాల్ తండా గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా వాసుదేవ్, ఉప సర్పంచ్‌గా అర్జున్ చౌహాన్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా వారిని ఎన్నుకోవడంతో, ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు గ్రామస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్‌లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఝరసంఘం మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజి ఎంపీటీసీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమౌళీశ్వరుడికి మహాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 08 :**

నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహహారతి నిర్వహించగా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం నిర్వహించారు.



ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం గోస్కే సురేష్ జయశ్రీ దంపతుల ఆధ్వర్యంలో 10:30 నిమిషాలకు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు,వెంకటాపూర్ గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవే నా లక్ష్యం..మరింత అభివృద్ధికి కృషి చేస్తాను

**- కాంగ్రెస్ అభ్యర్థి వేణుగోపాల్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 08:**
రాష్ట్ర వైద్య – ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో, గ్రామస్తులందరినీ కలుపుకొని సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తానని ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గ్రామాభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలతో పని చేస్తూ ముందుకు సాగుతున్నానని చెప్పారు. సీసీ రోడ్లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయడంతో పాటు, వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామ అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున, ప్రభుత్వం పెద్దల సహకారంతో మరిన్ని పథకాలు, నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని, సేవ చేసే అవకాశం మరోసారి ఇవ్వాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎస్సి కార్పొరేషన్ చెర్మన్ వై. నరోత్తం



**జహీరాబాద్ వెలుతురు, డిసెంబర్ 08:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం గోపన్‌పల్లి గ్రామంలో సోమవారం విశేష వేడుకల మధ్య నిర్వహించిన శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై. నరోత్తం పాల్గొన్నారు. ఉదయం భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతర మహోత్సవాలు గ్రామంలో భక్తి, శ్రద్ధలు, సంప్రదాయాలకు చిహ్నంగా నిలుస్తున్నాయని, ప్రతి ఏడాది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం ఆనందదాయకమని నరోత్తం పేర్కొన్నారు. ఈసారి నిర్వహణలో గ్రామ కమిటీ చేసిన ఏర్పాట్లు, భక్తులకు కల్పించిన సౌకర్యాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వై. తరుణ్, మాజీ ఎంపీటీసీ లింగన్న, మల్లేశం, రవీందర్ రెడ్డి, చెంగల్ జైపాల్, మాణిక్ రెడ్డి, శివరాం, అంజన్న, రాంచందర్, విజేందర్ రెడ్డి, నర్సింలు, యస్. వెంకట్, పవన్ రాథోడ్ తదితరులు పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేశారు.

## సిద్ధరామయ్య ఎన్నికపై సవాల్

**- నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**
కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఇక్షచి నోటీసులు ఇచ్చింది.

## గోదావరిలో తప్పిన ప్రమాదం

**కోనసీమ,డిసెంబర్8( వెలుతురు):**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని సఖినేటిపల్లి – పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్య వశిష్ఠ గోదావరిలో ప్రయాణికులను చేరవేసే పంటు సాంకేతిక లోపంతో నది మధ్యలో నిలిచిపోయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న వందమందికి పైగా ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. రెండు జిల్లాలకు చెందిన వేలమంది నిత్యం వీటిపైనే రాకపోకలు సాగిస్తుంటారు. ఉదయం నరసాపురం నుంచి సఖినేటిపల్లి వైపు ప్రయాణికులను ఎక్కించుకుని పంటు బయలుదేరింది. గోదావరి మధ్యకు రాగానే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఆగిపోయింది. బాగుచేయడానికి ప్రయత్నించినా ఫలించలేదు. అదే సమయంలో నదిలో ప్రవాహవేగం ఎక్కువగా ఉంది. దీంతో పంటు అంతర్వేది సాగర సంగమం వైపు వెళ్లిపోసాగింది. నిర్వాహకులు అప్రమత్తమై మరో పంటు సాయంతో ఒడ్డుకు చేర్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ఇండిగో సంక్షోభంతో సంస్థ షేర్లు పతనం

**- 7శాతం నష్టపోయిన సంస్థ షేర్లు**




**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**
దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగు తోంది. వరుసగా ఏడోరోజైన సోమవారం కూడా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబై సహా దేశ వ్యాప్తంగా 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. ఇక ఈ సంక్షోభం వేళ ఇండిగో షేర్లు భారీగా పడిపోయాయి. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్ ధర సోమవారం భారీగా పడిపోయింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఏకంగా 7 శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో షేర్లు రూ.5,160 వద్ద, 3.92 శాతం (రూ.210.50) నష్టంతో ట్రేడవుతున్నాయి. ఇక గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఈ షేర్ల విలువ 9 శాతానికి పైగా విలువ కోల్పోయిన విషయం తెలిసిందే.రోజుకు సుమారు 2,300 విమానాలు ఇండిగో ఎయిర్‌లైన్స్ నడుపుతున్నది. దీంతో దేశీయ విమానయాన మార్కెట్‌లో దాదాపు 65 శాతం ఆ సంస్థ ఆధీనంలో ఉన్నది. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు ఇండిగోపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాల నేపథ్యంలో పైలట్ల కొరత ఎదురైంది. దీంతో డిసెంబర్ 2 నుంచి రోజుకు వేల సంఖ్యలో విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో ఇండిగో ఎయిర్‌లైన్స్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విమాన సర్వీసుల పునరుద్ధరణను వేగవంతం చేసింది. శనివారం 1,500, ఆదివారం 1,650 విమానాలు నడిపింది. 138 గమ్యస్థానాలలో 135కి కనెక్టివిటీని పునరుద్ధరించింది. అలాగే ప్రయాణికులకు రూ.610 కోట్ల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. ప్రభావిత ప్రయాణికులకు సుమారు 3,000 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. కొన్ని రోజులుగా ఇండిగో సంస్థ నడిపే విమానాలు రద్దు కావడం దేశవ్యాప్తంగా తీవ్ర గందరగోళానికి కారణమవుతోంది. గత కొన్ని రోజుల్లో ఇండిగోకు చెందిన వందల కొద్దీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందడంతో ఆ సంస్థ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆ ప్రభావం ఆ కంపెనీ షేర్లపై కూడా స్పష్టంగా కనబడుతోంది. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో భారీగా పతనమవుతున్నాయి. గత ఐదు సెషన్లలో ఇండిగో సంస్థ షేర్లు 9 శాతానికి పైగా పతనమయ్యాయి. సోమవారం ఉదయం ఏకంగా 7 శాతానికి పైగా పడిపోయాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ షేర్లు 7.68 శాతం నష్టంలో ఉన్నాయి. దీంతో ఆ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సోమవారం నుంచి ఇండిగో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సోమవారం ఇండిగో సంస్థ 1, 650 విమాన సర్వీసులను అందిస్తోంది. కాగా, గత కొన్ని రోజుల్లో రద్దైన, తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి రిఫండ్ల రూపంలో రూ.610 కోట్లను ఇండిగో విడుదల చేసింది. అలాగే మూడు వేల బ్యాగేజీలను కూడా ప్రయాణికులకు అప్పగించిందని ప్రభుత్వం వెల్లడించింది.

# 'ఇండిగో' సంక్షోభం నేపథ్యం

**- టిక్కెట్ ధరలపై కేంద్రం అజమాయిషీ**
**- అమల్లోకి తీసుకు వచ్చినట్లు ఎయిర్ ఇండియా ప్రకటన**

**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**
'ఇండిగో' సంక్షోభం నేపథ్యంలో ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రకటించిన టికెట్ రేట్ల పరిమితిని ఎయిర్ ఇండియా సోమవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఇది ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. డిసెంబర్ 6వ తేదీన పౌర విమానయాన మంత్రిత్వశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలుచేసే క్రమంలో ఎకానమీ క్లాస్ టికెట్ల బేస్ ధరల పరిమితిని అమలుచేస్తున్నాం. మా రిజర్వేషన్ వ్యవస్థలో కొత్త ధరలు అమల్లోకి తీసుకొచ్చాం. ధర పరిమితి అమలును ఎయిర్ ఇండియా కొనసాగిస్తుంది. వచ్చే మరికొన్ని గంటల్లో ఇది పూర్తిగా ప్రభావం చూపిస్తుంది. ఇక థర్డ్‌పార్టీ బుకింగ్స్ వ్యవస్థల్లో ఇబ్బందులు లేకుండా స్థిరంగా కొనసాగించేందుకు దీనిని దశల వారీగా అమలుచేయాల్సి ఉంటుంది. ఈ మార్పులు జరుగుతున్న సమయంలో ఎవరైనా ఎయిర్‌ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధారించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తాం అని ఎక్స్‌లో పెట్టిన పోస్టులో వెల్లడించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) జారీ చేసిన ఎఫ్‌డీటీఎల్ నిబంధన అమల్లో ఇండిగో విఫలమైంది. దీంతో వందల సంఖ్యలో విమానాలు రద్దు చేయడంతో ఎయిర్ పోర్టుల్లో భారీ సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తీవ్ర సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. గత ఆరు రోజులుగా ఈ సంస్థకు చెందిన వందలాది విమానాలు రద్దు, ఆలస్యం అవుతున్నాయి. ఏడో రోజైన సోమవారం ఉదయం కూడా 400 విమానాలు రద్దయ్యాయి. ఇండిగో సంక్షోభం దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలపై ప్రభావం పడింది. పలు ఎయిర్‌లైన్స్ టికెట్ రేట్లను భారీగా పెంచిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం టికెట్ ధరలపై పరిమితి విధించింది. ఈ మేరకు ఈనెల 6వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ ఆదేశాలకు అనుగుణంగా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఎయిర్ ఇండియా (ఒతిస ఎనిటతిజీ) చర్యలు చేపట్టింది. టికెట్ రేట్లపై కేంద్రం విధించిన పరిమితిని నేటి నుంచి అమల్లోకి తెచ్చింది. ఈ పరిమితి ఎకానమీ క్లాస్ టికెట్లకు వర్తిస్తుందని తెలిపింది. ఈ మేరకు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎయిర్ ఇండియా 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఈ మార్పుల వేళ ఎవరైనా ఎయిర్ ఇండియా ఎకానమీ క్లాస్ టికెట్లను నిర్ధరించిన బేస్ ధరల కంటే ఎక్కువకు బుకింగ్ చేసుకొంటే.. ఆ వ్యత్యాసం మొత్తం రిఫండ్ చేస్తామని స్పష్టం చేసింది. ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం దృష్ట్యా డిసెంబర్ 6న విమాన టికెట్ల ధరలను పౌర విమానయాన శాఖ క్రమబద్ధీ కరించింది. ఈమేరకు ఆయా ఎయిర్‌లైన్స్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎయిర్ ఇండియా తాజాగా చర్యలు చేపట్టింది. ఇండిగో సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని విమానయాన సంస్థలు టికెట్ ఛార్జీలను పెంచుతుండటంపై కేంద్రం స్పందించింది. విమాన ఛార్జీలపై పరిమితులను విధించింది.

## మల్కాజిగిరి ప్రాంతంలో మరో రియల్టర్ హత్య

**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):**
హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల పాతబస్తీలో ఓ రియల్టర్ హత్యకు గురయ్యాడు. వరుస



హత్యలు, దాడులతో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా మల్కాజిగిరిలో జరిగిన రియల్టర్ హత్య కలకలం రేపింది. సోమవారం ఉదయం మల్కాజిగిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న సాకేత్ కాలనీ ఫోస్టర్ బిల్లాబాంగ్ స్కూల్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. వెంకటరత్నం అనే రియల్టర్‌ను దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. స్కూటీపై వెళ్తున్న వెంకటరత్నంను వెంబడించిన గుర్తుతెలియని వెక్తులు.. కత్తులతో పొడిచి తుపాకీతో కాల్చి చంపారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, వెంకటరత్నంపై ధూల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ నమోదై ఉన్నట్లు గుర్తించారు. జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్నట్లు తేలింది. ఆయనను ప్రత్యర్థులే చంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

**అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన**
**రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన**
**రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ**
**రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,డిసెంబర్8 వెలుతురు:**
రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు.÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

## వందేమాతరంపై బిజెపి వారు మాట్లాడడమా?

**- చర్చలో సమాజ్‌వాది ఎంపి అఖిలేశ్ యాదవ్**

**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**
నాడు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనని వాళ్లు ఇప్పుడు వందేమాతరం గురించి, ఆ గీతం విలువల గురించి మాట్లాడుతున్నారని సమాజ్‌వాది పార్టీ ఎంపి అఖిలేష్ యాదవ్ విమర్శించారు. లోక్‌సభలో వందేమాతరంపై చర్చలో పాల్గొన్న అఖిలేష్.. అధికార బీజేపీ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం జాతీయ గేయమని, ఆ గేయాన్ని ఒకరి నమ్మకాలను ఇతరులపై రుద్దే సాధనంగా వినియోగించడం కరెక్టు కాదని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో చర్చ చేపట్టారు. వందేమాతర గీతం స్ఫూర్తిని ప్రతిఒక్కరూ అనుసరించాలని, స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా ఈ



గీతం ప్రజలను ఒక్కటి చేసిందని అన్నారు. అయితే ఇవాళ కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం వందేమాతరం గీతాన్ని వాడుకుంటు న్నాయని బీజేపీపై విమర్శలు చేశారు. వాళ్లు నాడు బ్రిటిష్ పాలకులు పాటించిన 'విభజించు.. పాలించు' పాలసీనే అనుసరి స్తున్నారని ఆరోపించారు.

# కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం

**- దేశవ్యాప్తంగా వందలాది విమానాల రద్దు**

**- విమానాశ్రయాల్లో ప్రయాణికుల పడిగాపులు**

**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగుతోంది. వరుసగా ఏడో రోజు సోమవారం కూడా దేశవ్యాప్తంగా వందలాది విమానాలు రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడుతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టులో మొత్తం 134 విమానాలు రద్దయ్యాయి. అందులో 75 డిపార్చుర్స్ కాగా, 59 అరైవల్స్ ఉన్నాయి. బెంగళూరులోని కంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో 127 (65 అరైవల్స్, 62 డిపార్చుర్స్), హైదరాబాద్‌లో 77 (38 అరైవల్స్, 39 డిపార్చుర్స్), చెన్నైలో 71, అహ్మదాబాద్‌లో 20, వైజాగ్‌లో ఏడు, ముంబై, కోల్‌కతా, శ్రీనగర్‌లోనూ పదుల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. మొత్తంగా సోమవారం ఉదయం 9:30 గంటల సమయానికి దేశ వ్యాప్తంగా 360 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఆదివారం ఏకంగా 650 విమానాలు రద్దు చేయగా, మొత్తం 2,300 విమానాలకు 1,650 నడిపినట్టు ఆ ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్ 10వ తేదీ దనాటికి రాకపోకలను స్థిరీకరిస్తామని పేర్కొంది. విమానాల రాకపోకలను సాధారణ స్థితికి తేవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపింది. మరోవైపు రోజూ వందలాది విమానాల రద్దు, ఆలస్యంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వేలాది మంది ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాయడం కన్పించింది. తమ విమానాలు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియక నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. తాము వివరాలు అడిగినా ఇండిగో సిబ్బంది పూర్తి సమాచారం అందజేయడం లేదని, వారి స్పందన చూసి విసిగివేసారిపోయామని పలువురు ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కారణంగా ప్రయాణికులు నానాయాతన పడుతున్నారు. వరుసగా ఏడో రోజూ విమానాల రద్దయ్యాయి. సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 112 సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో హైదరాబాద్‌కు రావాల్సిన 58 సర్వీసులు ఉండగా, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 54 విమానాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. విమానాల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు విశాఖపట్నం నుంచి 7 విమానాలను ఇండిగో రద్దు చేసింది. వీటిలో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీకి వెళ్లాల్సిన విమానాలు ఉన్నాయి. అదేవిధంగా అహ్మదాబాద్ నుంచి రాకపోకలు సాగించే 18 విమానాలు రద్దయ్యాయి. కాగా, ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ జారీచేసింది. సోమవారం కూడా ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని తెలిపింది. ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందు స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది. అయితే ఢిల్లీ విమానాశ్రయంలో ఇప్పటివరకు మొత్తం 134 విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఇందులో రావాల్సినవి 59 ఉండగా, వెళ్లాల్సినవి 75 ఉన్నాయి.

# కొనసాగుతున్న బాంబు హెచ్చరికలు

**- శంషాబాద్ వచ్చే విమానాలకు వరుస బెదరింపులు**



**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):**

హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే విమానాలకు బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతున్నది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు వస్తున్న రెండు విమానాలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో మూడు విమానాలకు బెరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, పోలీసులు అలర్ట్ అయ్యారు. తనిఖీలు చేపట్టారు. సోమవారం ఉదయం కేరళలోని కన్నూర్ నుంచి వచ్చిన ఇండిగో ఎయిర్ లైన్స్, ఫ్రాంక్‌ఫర్ట్–హైదరాబాద్ లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్, లండన్–హైదరాబాద్ బ్రిటిష్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో వీటిని సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. అనతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. విమానాలకు ఐసోలేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.ం

# ఇండిగో సంక్షోభంపై అత్యసవర చర్చ కుదరదు

**- ఇప్పటికే ప్రభుత్వం అన్నిరకాలు చర్యలు తీసుకుంటోంది**

**- పిటిషన్లపై విచారించేందుకు ధర్మాసనం తిరస్కరణ**



**న్యూఢిల్లీ,డిసెంబర్8 వెలుతురు:**

ఇండిగో విమానాల రద్దుపై న్యాయ జోక్యం కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. పరిస్థితులను గమనించి, దానిని పరిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుందని పేర్కొంది. లక్షలాది మంది వివిధ విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారనే వాస్తవాన్ని తాము గమనించామని సుప్రీంకోర్టు తెలిపింది. ఇది చాలా తీవ్రమైన అంశం. లక్షలాది మంది విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. భారత ప్రభుత్వం సకాలంలో చర్య తీసుకుని ఈ సమస్యను గుర్తించిందని మాకు తెలుసు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు మరియు ఇతర ముఖ్యమైన సమస్యలు ఉంటాయని తెలుసఅని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం పేర్కొంది. గత కొన్ని రోజులుగా పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయని, దీంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఒక న్యాయవాది కోర్టుకు తెలిపారు. విమానాల రద్దు గురించి ప్రయాణికులకు తెలియజేయబడదు అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 95 విమానాశ్రయాల్లో సుమారు 2,500 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని, ప్రయాణికులు ఇబ్బందులు ప దుతున్నారని అన్నారు. ఇండిగో సంక్షోభం ఏడవ రోజుకి చేరుకుంది. సోమవారం ఢిల్లీ, బెంగళూరు విమానాశ్రయాల నుండి 250కి పైగా ఇండిగో విమానాలు రద్దయాయ్యాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే బెంగళూరు విమానాశ్రయం 117 సేవలను రద్దు చేసినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది.

# స్క్రబ్ టైఫస్ వల్ల వెంటనే ఎవరు మరణించరు

**- దీనిపై ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు**

**- వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ వెల్లడి**



**అమరావతి,డిసెంబర్8( వెలుతురు):**

స్క్రబ్ టైఫస్ వల్ల వెంటనే ఎవరు మరణించరని.. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ స్పష్టం చేశారు. ఈ స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది 1,566 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వచ్చాయని చెప్పారు. గతేడాది 1,613 కేసులు వచ్చాయని వివరించారు. ఈ స్క్రబ్ టైఫస్ ఈ ఏడాది వచ్చినట్లుగా భావించవద్దని ప్రజలకు ఆయన సూచించారు. సోమవారం అమరావతిలో కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ.. ఈ వ్యాధి ఎవరికి తెలియనిది కాదన్నారు. మలేరియా, డెంగీలాగా స్క్రబ్ టైఫస్ వస్తుందన్నారు. ప్రతీ ఏడాది 1,300 స్క్రబ్ టైఫస్ కేసులు వస్తున్నాయంటూ ఆయన గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు. ఇప్పటి వరకూ ఈ స్క్రబ్ టైఫస్ వల్ల 9 మంది మరణించినట్లు గుర్తించామని చెప్పారు. దీనిపై ఎక్స్‌పర్ట్ జార్జితో సైతం ఇప్పటికే మాట్లాడామన్నారు. దీనిని అజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్‌లతో తగ్గించుకో వచ్చని సూచించారు. ఇప్పటి వరకూ నమోదైన మరణాలు స్క్రబ్ టైఫస్ వల్ల మాత్రమే కాదని.. ఆల్రెడీ వ్యాధి ఉండి, ఇది వచ్చాక మరణించిన కేసులు ఇవన్నీ అని కమిషనర్ వీరపాండ్యన్ వివరించారు. కర్ణాటకలో గత ఏడాది 1,689 స్క్రబ్ టైఫస్ కేసులు.. ఈ ఏడాది 1,870 కేసులు వచ్చాయన్నారు. అలాగే తమిళనాడులో గతేడాది 6,925 స్క్రబ్ టైఫస్ కేసులు.. ఈ ఏడాది 7,380 కేసులు వచ్చాయని తెలిపారు. తెలంగాణలో గతేడాది 309.. ఈ ఏడాది 183 కేసులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుత్రుల్లో స్క్రబ్ టైఫస్‌కు ట్రీట్‌మెంట్ ఉందని స్పష్టం చేశారు. జ్వరం వచ్చిన 5వ రోజు నుంచీ 20వ రోజు మధ్యలో స్క్రబ్ టైఫస్ బయట పడుతోందన్నారు. గుంటూరు, విజయవాడలలో జినోమ్ ల్యాబ్‌లను యాక్టివేట్ చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ, గ్రామీణ విభాగాలను సైతం అప్రమత్తం చేశామని చెప్పారు. ఇక ప్రతీ జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీం ఉంటుందన్నారు. దీనిపై ప్రతీ వారం సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. పోర్టల్‌లో ప్రతీ కేసు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని వారికి స్పష్టం చేశామన్నారు. పారిశు ద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. స్క్రబ్ టైఫస్ వార్డులో ఉన్న 12 మందిలో ఆరుగురు ఐసీయూలో ఉన్నారని గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ వివరించారు. అయితే గతంలో వ్యాధులు ఉన్నా వారు ఆలస్యంగా ఆసుపత్రికి వస్తున్నారని తెలిపారు. ఒక యువతికి డైరెక్ట్‌గా బ్రెయిన్‌కు వచ్చింది డాక్టర్ రమణ వివరించారు.

# వ్యక్తిగత హక్కులకు భంగం

**- ఢిల్లీ హైకోర్టులో ఎన్టీఆర్ పిటిషన్**





**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిగత హక్కులకు రక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కామర్స్ సైట్స్, సోషల్ మీడియా వేదికల్లో కంటెంట్.. ఎన్టీఆర్ వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించేలా ఉందని న్యాయవాది సాయి దీపక్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా కీలక ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ పిటిషన్‌ను ఐటీ నిబంధనలు –2021 కింద ఈ-కామర్స్ వేదికలు, సోషల్ మీడియా కంపెనీలు ఫిర్యాదుగా పరిగణించాలని పేర్కొన్నారు. మూడు రోజులలోపు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి విచారణను డిసెంబర్ 22కు వాయిదా వేశారు. గతంలో ప్రముఖ నటులు నాగార్జున, బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్, ఐశ్వర్యరాయ్ తదితరులు కూడా ఇదే విధమైన రక్షణను కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ ఫొటోలు, పేర్లు, వీడియోలను అనుమతి లేకుండా ఇతరులు వినియోగించరాదని కోర్టు ద్వారా ఆదేశాలు పొందారు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే తరహా రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించారు. వాణిజ్య అంశాల్లో కూడా తన వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించరాదని పిటిషన్‌ను దాఖలు చేశారు. సోషల్ మీడియా వినియోగం విస్తృతమైన నేటి జమానాలో పెడ పోకడలు మితిమీరిన విషయం తెలిసిందే. సెలబ్రిటీలపై ట్రోలింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ప్రముఖుల ఫొటోలు, పేర్లు, ఇతర వివరాలతో కొందరు సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారు.

ఏఐని వినియోగిస్తూ కొత్త సమస్యలను సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెలబ్రిటీలు న్యాయపరమైన రక్షణలు కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తున్నారు.వ్యక్తిగత హక్కులకు భంగం కలిగేలా ఉన్న అభ్యంతరకర పోస్టులు తొలగించాలని ముందుగా సోషల్‌మీడియా వేదికలను సంప్రదించాలని జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ ఈ సందర్భంగా సూచించారు. ఆ తర్వాతే న్యాయస్థానం వద్దకు రావాలని అన్నారు.

# త్వరలో వందేభారత్ స్లీపర్స్

**- ప్రారంభానికి ముమ్మరంగా ప్రయత్నాలు**



**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**

భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన .వందే భారత్ రైళ్లు దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు దూసుకెళ్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను సైతం పట్టాలెక్కించబోతున్నది. ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ–పాట్నా మార్గంలో నడువనున్నది. డిసెంబర్ చివరి నాటికి ఈ రైలు రాకపోకలు సాగించే అవకాశాలున్నాయి. ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి. ఈ రైలును ప్రారంభోత్సవం కోసం ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నివేదిక ప్రకారం.. బెంగళూరులోని బీఈఎంఎల్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో తయారవుతున్న ఈ వందే భారత్ స్లీపర్ రెండు రేక్‌లలో ఒకటి ఇప్పటికే పూర్తయ్యింది. తొలి రేక్ డిసెంబర్ 12న ఉత్తర రైల్వేకు బయలుదేరుతుంది. ఆ తర్వాత ఢిల్లీ–పాట్నా మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలులో 16 కోచ్‌లు 827 బెర్త్‌లో ఉంటాయి. ఇందులో 611 థర్డ్ ఏసీ, 188 సెకండ్ ఏసీ, 24 ఫస్ట్ ఏసీ బెర్తులు ఉంటాయి. ఈ రైలును అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు. రైలులో ఆటోమేటిక్ డోర్లు, బయో టాయిలెట్స్, సీసీటీవీ కెమెరాలు, వ్యక్తిగత రీడింగ్ లైట్లు, ప్రీమియం క్వాలిటీతో సౌకర్యవంతమైన ఇంటీరియర్ ఉంటుంది. ఈ రైలు గంటకు గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగంతో నడిచేలా రూపొందించారు. ఇందులో కవచ్ సిస్టమ్, క్రాష్ రెసిస్టెంట్ స్ట్రక్చర్ వంటి అధునాతన భద్రత టెక్నాలజీ అమర్చారు. అవసరమైతే కోచ్ సంఖ్యను 24కు పెంచనున్నారు. ఢిల్లీ–రాజేంద్రనగర్ మార్గంలో తేజస్ మార్గంలో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వారంలో ఆరు రోజులు రాకపోకలు సాగిస్తుంది. రైలు సాయంత్రం పట్నా రాజేంద్రనగర్ టెర్మినల్ నుంచి సాయంత్రం బయలుదేరి ఉదయం ఢిల్లీకి చేరుకుంటుంది. తిరిగి తేజస్ రైలు తరహాలోనే నడుస్తుంది. నెలాఖరు నాటికి వందే భారత్ స్లీపర్ రైలును రెగ్యులర్‌గా నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా దానాపూర్ డివిజన్ ధ్రువీకరించింది.

# దుర్గామాతపై చరణాలు తొలగించిన నెహ్రూ

**- వందేమాతరం చర్చ సందర్భంగా కంగనా రనౌత్ వ్యాఖ్య**




**న్యూఢిల్లీ,డిసెంబర్8( వెలుతురు):**

స్వాతంత్య్ర సంగ్రామాన్ని నడిపించిన వందేమాతరం గేయానికి ఎట్టకేలకు గుర్తింపు వచ్చిందని, ఆ గేయం జాతికి గర్వకారణం అని, కానీ ఆ గేయంలో ఉన్న దుర్గామాత చరణాలను కాంగ్రెస్ పార్టీ తొలగించిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. లోక్‌సభలో వందేమాతరం గేయం గురించి చర్చ జరిగింది. ఆ చర్చలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ ముక్కలు చేసినట్లు ఆరోపించారు. ఆ అంశం గురించి ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో రిపోర్టర్లతో ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించిన గీతానికి ఇప్పుడు క్రెడిట్ దక్కడం గర్వకారణం అన్నారు. ఆ గేయంలోని దుర్గామాత చరణాలను తొలగించారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళా వ్యతిరేకి అని ఆమె ఆరోపించారు. వందేమాతరం గీతంలో ఉన్న దుర్గాదేవి చరణాలను 1937లో తొలగించినట్లు ఇటీవల బీజేపీ నేత సీఆర్ కేశవన్ పేర్కొన్నారు. కొన్ని వర్గాల ప్రజలను సంతోష పెట్టేందుకు నెహ్రూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆ గేయంలో ఉన్న తొలి రెండు చరణాలను మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఆమోదించిందన్నారు. దీంతో ఆ గీతంపై ఇప్పుడు కొత్తగా చర్చ మొదలైంది. వందేమాతరం గీతం గురించి ఎన్నో ఏళ్లుగా చర్చ సాగుతోందని, ఆ పాట గురించి అందరికీ తెలియాలని, మన సంస్కృతి, సంప్రదాయం, చరిత్ర గురించి తెలుసుకోవాలని బీజేపీ ఎంపీ అరుణ్ గోవిల్ అన్నారు.

# మావోయిస్టులకు మరో దెబ్బ

**- కీలక నేత రాంధెర్‌తో పాటు పలువురు లొంగుబాటు**

**రాయ్‌పూర్,డిసెంబర్8( వెలుతురు):**

మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కీలక నాయకుడు, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంధెర్ కూడా ఉన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలిపిన ఎంఎంసీ జోన్‌లో రాంధెర్ కీలకంగా పని చేస్తున్నా రు. మావోయిస్టు అగ్రనేత శీఘ్రనేత మిళింద్ తెల్టుంబే మర ణించిన తర్వాత ఎంఎంసీ బాధ్యతలన్నీ రాంధెర్ చూసినట్లు పోలీసులు వెల్లడించారు. తాజాగా లొంగిపోయిన రాంధెర్‌పై రూ.3 కోట్ల రివార్డు ఉందని పోలీసులు ప్రకటించారు. రాంధెర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నక్సల్ క్రియాశీలతను గణనీయంగా తగ్గిస్తుందని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవలి నెలల్లో వివిధ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతుం డటం గమనార్హం. మావోయిస్టు నాయకత్వంలో అంతర్గత విభేదాలు, భద్రతాదళాల ఆపరేషన్ల కఠినతరం, ప్రభుత్వ పునరావాస పథకాలు వంటి పరిణామాలు పెద్ద సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటుకు కారణమైనట్లు అధికారులు అభిప్రాయపడ్డారు.

# గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

**- మత్స్యకారుల ఆందోళనతో చర్చలకు పిలుపు**

**విశాఖపట్టణం,డిసెంబర్8( వెలుతురు):**

గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు ఆందోళనకు దిగడంతో పోర్టు యాజమాన్యం దిగివచ్చింది. వారిని చర్చలకు పిలిచారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద తమకు ఒక్కొక్కరికి చెల్లించాల్సిన రూ.2 లక్షల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఇది ఉద్రిక్తతకు దారి తీసింది. గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్తున్న కార్మికులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.2 లక్షలు ఇచ్చేందుకు ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది. వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేస్తున్నారని, పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయని అధికారులు సాకులు చెబుతున్నారని ఆరోపిస్తూ కార్మికులు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం కార్మికులంతా మూకుమ్మడిగా గేటు వద్దకు వచ్చారు. దీంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.

# పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు

- సిఎం అయిన నాటి నుంచీ ఇదే వరస
- పెట్టుబలు పేరుతో ప్రజలకు కుచ్చుటోపి
- సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా



**విశాఖపట్టణం,డిసెంబర్8( వెలుతురు):**
రాష్ట్రం పారిశ్రామికంగా శరవేగంగా ముందుకెళ్లిపోతుందని రూ.లక్షల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు ఎక్కువగా చెప్పి అందుకు తగ్గట్టు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. ఈ కబుర్లు ఈనాటివి కావని సిఐఐ సమ్మిట్లతో రూ.లక్షల కోట్లు వచ్చి పడిపోతున్నాయని చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలినుంచీ ఇవే చెబుతున్నారన్నారు. విశాఖలోని జగదాంబ సిఐటియూ కార్యాలయంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన మీడియా సమావేశంలో రాఘవులు మాట్లాడారు. గతంలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్న కార్పొరేట్ల వల్ల ఏం ఒరిగిందని ఆ భూముల్లో గడ్డి తుప్పలు మాత్రమే మొలిచాయని ఏ పరిశ్రమా రాలేదని వ్యాఖ్యానించారు. భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. పైగా దేశంలోనే విదేశీ పెట్టుబడులు గడచిన 2 ఏళ్లలో రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించామనడం ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని నికరమైన కార్యాచరణ బదులు ఊదరగొట్టడం బాబు, పవన్, లోకేష్‌కు అలవాటుగా మారిందని రాఘవులు వ్యాఖ్యానించారు. 2014-2024 మధ్యకాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చింది 1.2 బిలియన్ డార్లేనన్నారు. రాగల 5ఏళ్లలో అంటే 2024-2029నాటికి 500 బిలియన్‌లు వస్తాయన్న ప్రచారం 'హెచ్చులు'గా కొట్టిపారేశారు. భూములు తీసుకోడానికి ఊదరగొట్టడం తప్ప ఇంకేమీ కాదన్నారు. 20ఏళ్ల క్రితం రైతుల నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఆదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్‌ల కోసం 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా వినుకొండలో 30వేల ఎకరాలు ఇచ్చిన సంగతిని ఉటంకిస్తూ ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప ఈ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ వచ్చిందని, భూమిలిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లు అవసరమే కాని అందులో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్‌కి చౌకగా నీరు, విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో గాలి, నీరు వారి ప్రయోజనం కోసం తప్ప ఉపాధి కల్పించేవి కాదన్నారు. ఆదానీ కోసమో టాటా కోసమో కాదని, రాష్ట్రం కోసం నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ప్రపంచంలో ఉపాధి సృష్టించగల ఫుట్‌వేర్, గార్మెంట్, టెక్స్‌టైల్ ఇండిస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికే సేకరించిన భూములపై పరిశ్రమలు పెట్టేందుకు కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం సలహాఇస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం భూములు ఇవ్వాలే తప్ప అది ఆ భూమిలిచ్చే రైతులకూ ఉపయోగపడాలన్నారు. చంద్రబాబు పాలనలో ఏపి అభివృద్ధి సాధిస్తుందన కబుర్లు నిజం కావని, తెలంగాణ విడిపోయిన తర్వాత ఆ రాష్ట్రం కూడా అభివృద్ధి అయ్యిందేమీ లేదన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, గుజరాత్, యూపి దేశంలో ముందుకెళ్తున్నాయి కానీ ఎక్కువ కాలం చంద్రబాబు సిఎంగా ఉండి ఇంకా కబుర్లు చెప్పడం సరైంది కాదన్నారు. విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్‌ను ఇంకా దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికే యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా వదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం చేస్తున్నాయని మండిడ్డారు. ప్రభుత్వ రంగంలో ఉంటుందని చెబుతూనే ఎ÷-లాంట్‌కి అన్ని నాశిరకం ముడిపదార్థాలే సరఫరా చేస్తుందని సున్నపురాయయి, ఇనుపు ఖనిజం, పె÷-లలెట్స్ అన్నీ నాశిరకమేనన్నారు. నాణ్యత ఉక్కు ఉత్పత్తి చేయలేకపోతున్నారంటూ నింద మోపడం సరికాదన్నారు. ఉద్యోగులను నైతికంగా దెబ్బతీసే కుట్రలను యాజమాన్యం కొనసాగిస్తుందని నాలుగునెలల జీతాలు రూ.400కోట్లు బకాయి పెట్టిందన్నారు. ఇలా పొగపెట్టి పొమ్మనేలాగ చేస్తుంటే అనివార్యంగా ఉద్యోగులు బయటకు పోతున్న స్థితి నెలకొందన్నారు. నిర్వాసితుల భూమిని ఎ÷-లాంట్ కోసం ఇచ్చారని దీంట్లో వేల ఎకరాలు ఉపయోగంలో లేదని, 8వేల మందికి ఇంకా ఉపాధి కూడా ఇవ్వలేదని భూమైనా ఇవ్వండి, ఉపాధైనా కల్పించండని నిర్వాసితుల డిమాండ్ న్యాయమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితుల సమస్యను పరిష్కరించడానికి చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. కీలక రంగాల్లో ప్రభుత్వ నియంత్రణలో ఉండాలి: విమానయాన సంక్షోభంపై రాఘవులు ÷శంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నామన్నారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని రాఘవులు ఎద్దేవా చేశారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసిందని ఇండిగో వాటిని అమలు చేయలేదన్నారు. అయినా కేంద్రం తగిన రీతిలో స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా? అని ప్రశ్నించారు. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమవుతుందన్నారు.

## టిడిపిలోకి పులివెందుల వైసిపి నేతలు

- బిటెక్ ర వి సమక్షంలో పలువురు చేరిక



**కడప,డిసెంబర్8( వెలుతురు):**
మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. కేవలం 11 సీట్లతో ఘోర ఓటమిని చవిచూసిన జగన్‌కు.. పార్టీ నేతలు కూడా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత ముఖ్య నేతల నుంచి కిందస్థాయి శ్రేణులు అందరూ కూడా పార్టీని వీడుతున్నారు. ఓటమి మొదలు జగన్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా సొంత ఇలాకాలో జగన్‌కు ఆ పార్టీ నేతలు భారీ షాక్ ఇచ్చారు. పులివెందులలో వైసీపీ నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. వేంపల్లి పట్టణంలో పలువురు నేతలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. సోమవారం పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి సమక్షంలో కొంతమంది వైసీపీ శ్రేణులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందిరికీ బీటెక్ రవి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలన చూసి పులివెందుల వైసీపీ నేతలు పార్టీలో చేరుతున్నారని బీటెక్ రవి వెల్లడించారు.

## వివాదాస్పందగా ఎన్టీఆర్ సర్కిల్

- వాజ్‌పేయ్ పేరు పెట్టాలని బిజెపి నేతల పట్టు
- ఇరువర్గాల పోటాపోటీ ధర్నాలు

**మచిలీపట్నం,డిసెంబర్8( వెలుతురు):**
కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ఎన్టీఆర్ సర్కిల్ వివాదాస్పదంగా మారింది. గత రెండు రోజుల క్రితం హౌసింగ్ బోర్డు రింగ్‌కు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ అని బీజేపీ నేతలు నామకరణం చేసి ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. సోమవారం అదే రింగ్‌లో వాజ్‌పేయి విగ్రహా శంకుస్థాపనకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వాజ్‌పేయి పేరు పెట్టడాన్ని తెలుగుదేశం నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలోనే హౌసింగ్ బోర్డు రింగ్‌లో కూర్చుని నిరసన తెలిపారు అర్బన్ బ్యాంక్ చైర్మన్ దిలీప్ కుమార్. గతంలోనే హౌసింగ్ బోర్డు రింగ్ సెంటర్‌ను ఎన్టీఆర్ సర్కిల్‌గా నామకరణ చేస్తూ మున్సిపాల్టీలో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని మున్సిపాల్టీలో తీర్మానం చేసింది అప్పటి పాలకవర్గం. ఎన్టీఆర్ సర్కిల్‌గా ఉన్న ఈ సెంటర్‌ను.. వాజ్‌పేయి సర్కిల్‌గా ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు. వాజ్‌పేయీ సర్కిల్‌గా పెట్టవద్దని తెలుగు తమ్ముళ్ల ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో హౌసింగ్ బోర్డ్ రింగ్‌కు వచ్చి బీజేపీ నేతలు కూడా పోటాపోటీగా నిరసన తెలిపారు. ఇప్పుడు ఈ వివాదం మచిలీపట్నంలో చర్చనీయాంశంగా మారింది.

## గంగవరం పోర్టు వద్ద మత్స్యకారుల ధర్నా

- బకాయిలు చెల్లించాలంటూ ఆందోళన



**విశాఖపట్టణం,డిసెంబర్8( వెలుతురు):**
గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు సోమవారం ఆందోళన చేపట్టారు. తమకు రావల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ . నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. గంగవరం పోర్టు గేటును తీసి లోపలికి వెళ్లడానికి మత్స్యకారులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.2 లక్షలు ఇవ్వడానికి ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది? కానీ వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేసింది. అయితే పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయంటూ ?. అధికారులు సాకులు చెబుతున్నారని తమ బకాయిలను ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయం కార్మికులంతా గేటు వద్దకు వచ్చారు. అప్పటికే పోలీసుల బలగాలు అక్కడున్నాయి. కార్మికుల ధర్నా తీవ్రతరం కావడంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.

## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు
- ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి



**విజయనగరం,డిసెంబర్8( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని, రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా కట్టుబడి ఉందని ఎస్.కోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. వేపాడ మండలం కేజీపూడిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ పంటకు సరైన మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రైతు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోపే చెల్లింపు నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని స్పష్టం చేశారు.దళారులకు అవకాశం లేదు : దళారుల జోక్యం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీంతో రైతులకు పూర్తి లాభం చేకూరుతుందని కోళ్ల లలిత కుమారి తెలిపారు. అధికారులు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని వెంటనే సేకరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ స్వాతి, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, మాజీ సర్పంచ్ గోలగాని కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, జగదీశ్ పరవాడ, బూత్ ఇంచార్జ్ మమ్ములూరి సూర్యనారాయణ, సింహాద్రి, సత్తిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు రొంగలి పోలినాయుడు, ఎన్డీయే కూటమి నాయకులు, స్థానిక అధికారులు, వరి రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం


- రెండు రోజులపాటు ట్రాఫిక్ మళ్లింపు
- సమ్మిట్ చుట్టూ భారీగా బందోబస్త్ ఏర్పాటు




**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):**
తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబర్ సమ్మిట్ ప్రారంభమయ్యింది. ఈ సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సమ్మిట్ వేధిక అయిన ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేట పూర్తిగా భద్రతా వలయంలో వెళ్లింది. దేశ, విదేశాలకు చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, దిగ్గజ పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండటంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో మీర్‌ఖాన్‌పేట వచ్చే మార్గాల్లో సోమ, మంగళవారాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, సాధారణ ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. ప్రధానంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-765)లో వీడియోకాన్ జంక్షన్ నుంచి తుక్కుగూడ, నెహ్రూ ఔటర్ రోటరీ (ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్-14), హర్షాగూడ, మహేశ్వరం గేట్, కొత్తూర్ క్రాస్ రోడ్స్, పవర్ గ్రిడ్ జంక్షన్ మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. కొత్తూర్ క్రాస్ రోడ్స్ నుంచి పెద్ద గోల్కొండ, ఓఆర్ఆర్ ఎగ్జిట్-15 మధ్య ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. ఔటర్ నుంచి ఎన్‌హెచ్-765 మీదుగా వచ్చే భారీ వాహనాలు తుక్కుగూడ ఔటర్ (ఎగ్జిట్ నంబర్-14) వద్ద కాకుండా పెద్ద గోల్కొండ, ఓఆర్ఆర్ (ఎగ్జిట్15) వద్ద మళ్లింపులు తీసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, బెటాలియన్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఏఆర్, స్పెషల్ పార్టీ తదితర విభాగాల నుంచి మొత్తం 6 వేల మంది సిబ్బందిని మోహరించా మని, వీరంతా రెండ్రోజులపాటు బందోబస్తు విధుల్లో ఉంటారని ప్రకటించారు. మొత్తం ఆరు అంచెల భద్రత నడుమ ఈ కార్యక్రమం జరుగుతుందని, సమ్మిట్ ప్రధాన వేదిక వద్ద ముగ్గురు అడిషనల్ డీజీలు, ఐదుగురు ఐజీపీలు, 10 మంది ఐపీఎస్‌లు, 170 మంది యువ పోలీస్ అధికారులు, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సాంకేతికతలో నిపుణులైన డీసీపీ స్థాయి సిబ్బంది భద్రతను పర్యవేక్షిస్తారని వివరించారు. పార్కింగ్ మేనేజ్‌మెంట్‌కు డీసీపీ స్థాయి అధికారులను నియమించామని, సభాప్రాంగణానికి వచ్చే వీవీఐపీల భద్రత కోసం స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, ఈవెంట్ సెక్యూరిటీ టీమ్‌లు ఉంటాయని తెలిపారు. వేదికతోపాటు వీవీఐపీలు వచ్చే మార్గాలు, పారింగ్ జోన్లలో 115 నైట్-విజన్, పీటీజెడ్ కెమెరాలు అమర్చామని, ఇవి ప్రధాన కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై ఉంటాయని పేర్కొన్నారు. టాఫిక్, భద్రత, సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించేందుకు 10 డ్రోన్ బృందాలను మోహరించినట్టు తెలిపారు.

## ఫ్యూచర్ సిటీ ఆలోచన అభినందనీయం


- సిఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ వెల్లడి
- ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు




**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):**
ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ ఛైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆదిలావుంటే తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోంది. డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. దేశంలో తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూవీలను సైన్యానికి అందిస్తాం. ప్రపంచమార్కెట్‌లోనూ విక్రయిస్తాం. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. రూ.4వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నాం. రాష్ట్రంలో జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.2వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసిందని కరణ్ అదానీ పేర్కొన్నారు.

## బెంగుళూరుతో పోటీ పడుతున్న హైదరాబాద్

- తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో డికె ప్రశంసలు



**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):**
అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో హైదరాబాద్ బెంగళూరు నగరం పోటీపడుతోందని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలూ ప్రపంచంతో పోటీపడుతున్నాయన్నారు. ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. తర్వాత తరానికి ఏం కావాలో ఈ ప్రభుత్వం ఆలోచించిందని అన్నారు. తెలంగాణ, సౌత్ ఇండియా అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందన్నారు. దేశ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం కలిగి ఉంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటా కలిగి ఉంది. కాలిఫోర్నియా వంటి నగరాల్లో 13 లక్షల భారత ఇంజినీర్లు పని చేస్తున్నారని శివకుమార్ తెలిపారు.

https://epaper.velthuru.com

వెలుతురు

# రాజాసాబ్‌కు రిలీజ్ కష్టాలు లేవు

## పీపుల్ మీడియా అధినేత విశ్వప్రసాద్





బాలకృష్ణ 'అఖండ 2' సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా, ఆ సినిమా అనూహ్యంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటుందేమో అన్న ఆందోళన సోషల్ మీడియాలో వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఈ సినిమా గత ఏడాది నుంచి వాయిదాలు పడుతూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి చెందిన ఎ÷ఎజ ఎంట్టంల్గ÷న్మెంట్ సంస్థ, 'రాజాసాబ్'లో తాము పెట్టిన 218 కోట్ల పెట్టుబడికు సంబంధించిన ఒప్పందాలు ఉల్లంఘించబడ్డాయంటూ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ ప్రాజెక్టును నిర్దిష్ట టైమ్‌లైన్‌లో పూర్తి చేయలేదని వారు ఆరోపించారు. ఆ వివాదం అప్పటికి సద్దుమణిగినా, ఇప్పుడు అఖండ 2 సమస్యలతో మళ్లీ 'రాజాసాబ్' రిలీజ్‌పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ తాజాగా ఓ ఈవెంట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసాబ్ కోసం బయట నుంచి తీసుకున్న పెట్టుబడులన్నీ క్లియర్ చేశాం. అవి వేరే నిధుల ద్వారా పూర్తి చేశాం. కొద్దిపాటి వడ్డీలు మాత్రమే మిగిలాయి. సినిమా బిజినెస్ జరిగే సమయానికి అవి కూడా క్లియర్ అవుతాయి. 'రాజాసాబ్' సంక్రాంతికి ఎటువంటి సందేహం లేకుండా రిలీజ్ అవుతుంది,' అని అన్నారు. సినిమాల రిలీజ్‌కు చివరి నిమిషంలో అడ్డంకులు సృష్టించడం వల్ల బయ్యర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతలు, టెక్నీషియన్స్ మొత్తం వేలాది కుటుంబాలు నష్టంలో పడుతాయి. భవిష్యత్తులో థర్డ్ పార్టీ వ్యక్తులు ఇలాంటి అంతరాయాలు కలిగించకుండా కఠినమైన చట్టపరమైన మార్గదర్శకాలు అవసరం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న 'రాజాసాబ్'ను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తుండగా, ప్రభాస్ కొత్త అవతారంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నిర్మాత వ్యాఖ్యలతో ఇప్పుడు ఫ్యాన్స్ కొంతవరకు ఊరటచెందారు.



# అకండ-2 కు తొలగిన అడ్డంకులు

## 12న విడుదలకు మార్గం సుగమం: తమ్మారెడ్డి వ్యాఖ్య

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2' ఆర్థిక వ్యవహారల కారణంగా వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు 'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు' అని అన్నారు. 'సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుందని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు అభిమానులు భావిస్తున్నారు.



# పెద్ది షూటింగ్ వాయిదా.....

# అడ్డుపడుతున్న ఇండిగో!

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 8 :** తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్ చరణ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ ' పెద్ది' షూటింగ్ సైతం ఈ విమానాల రద్దు సమస్యకు గురైంది. ఐదు నుంచి ఢిల్లీలో ప్లాన్ చేసిన కీలక యాక్షన్ సీన్ల చిత్రీకరణ వాయిదా వేసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇండిగో విమానాల సంఖ్య ఉన్నఫలంగా తగ్గిపోవడంతో యూనిట్ సభ్యులు ఢిల్లీకి చేరటం కష్టమైందని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా భారీ బడ్జెట్ తో వృద్ధి సినిమా నిర్మిస్తోంది వచ్చే ఏడాది సమ్మర్ కు గ్రాండ్ రిలీజ్ ప్లాన్ చేస్తుండగా షూటింగ్ వేగంగా పూర్తి చేయాలని టీం ప్రయత్నిస్తోంది. మరి ఆ ఆలస్యం వల్ల జరిగే మాలు సినిమాల విడుదల తేదీలపై ఆలస్యం అవుతుందని తెలియాలి. ఈ చిత్రం ఉత్తరాంధ్ర నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ పూర్తిగా మాస్ లుక్ లో కనిపించబోతున్నారు. ఆయన సరసన జాన్వి కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. నటుడు శివరాజ్ కుమార్ కీలక పాత్రలలో కనిపించి ఉన్నాడు. జగపతిబాబు దివ్యాంధ్ శర్మ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ ,చికిరి చిక్కిరి పాట, అభిమానుల్లో పెద్ద సెన్సేషన్ క్రియేట్ చేయడమే కాక సినిమాపై అంచనాలు రెట్టింపు చేశాయి.







# మలయాళ నటుడు దిలీప్ ని నిర్దోషిగా ప్రకటించిన కోర్ట్ ....

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) డిసెంబర్ 8 :** ప్రముఖ మల్యాల నటుడు గత 8 ఏళ్లుగా ఎదుర్కొంటున్న అత్యాచార కేసుల్లో మలుపు చోటు చేసుకుంది 17 లో జరిగిన సంచలన కేసులో నటుడు తోషిగా ప్రకటిస్తూ కోర్ట్ ఉపశమనం కల్పించింది. 2017 ఫిబ్రవరి 17న ఒక హీరోయిన్ కిడ్నాప్ చేసి అత్యాచారం జరిగిందంటూ ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాదు ఆ ఘటనను వీడియోగా చిత్రీకరించి వాటి ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారంటూ పలువురు వ్యక్తులపై తీవ్ర ఆరోపణలు చేసింది. బాధితురాలి ప్రియా ఆధారంగా పలువురిపై కేసులు నమోదు కాగా నటుడు దిలీప్ ను ఈ కేసులో 8వ నిందితుడిగా పోలీసులు చేర్చారు.2017 జులై 10న పోలీసులు అరెస్ట్ చేశారు ఆ తర్వాత అక్టోబర్ మూడు 2017న బెయిల్ మంజూరు అయింది అప్పట్నుంచి ఈ కేస్ కోర్టులో కొనసాగుతూనే ఉంది దర్శకుడు బాలచందర్ కుమార్ వాంగులం ఆధారంగా కేసు నమోదు చేయగా ఆయన పాత్ర పై తీవ్ర ఆరోపణలు ఎదురయ్యాయి. పాటు వ్యక్తిగత జీవితం పైన ఈ కేసు తీవ్ర ప్రభావం చూపింది. అన్ని సాక్షాలు వాదనాలు వాంగమూలాలను పరిశీలించిన ఎర్నాకులం జిల్లా కోర్టు ఈ కేసులో తీర్పు వెలువరించింది. విచారణలో కీలక ఆధారాలు దోషిగా నిర్ధారించేలా లేవని కోర్ట్ అభిప్రాయ పడినట్లు సమాచారం. ఈ మేరకు దిలీప్ ను నిర్దోషిగా ప్రకటిస్తూ ఆయనపై నమోదైన ఆరోపణలు నుంచి విముక్తి కల్పించింది . ఈ కేసులో ఉన్న 10 మంది మొత్తం విషయంలో కోర్ట్ తీర్పు ఒకేసారి చెప్పినట్టు తెలుస్తోంది.

# మీరు ఊహించని మరో చీకటి ప్రపంచం

## మరో హారర్ మూవీ ఈషా ట్రైలర్ విడుదల




ఇటీవలే లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు బన్నీవాస్, వంశీ నందిపాటి. ఈ కాంబో తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది. రాజు వెడ్స్ రాంబాయి ఫేం అఖిల్‌రాజ్‌తోపాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ మూవీలో హెబ్బాపటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్నిడిసెంబర్ 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన రెగ్యులర్ హారర్ థ్రిల్లర్ జానర్‌లో ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. సినిమా రెగ్యులర్ హారర్ ఫార్ములాకు భిన్నంగా ఉండేలా కనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయని పిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎక్స్ పోజ్ చేయడానికి బయలుదేరిన వీరికి, బాబ్లూ పృథ్వీరాజ్ రూపంలో ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్ తో వీరు ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడతారు. సైన్స్‌కు, అతీంద్రియ శక్తులకు మధ్య జరిగే క్లాష్ దీన్ని ఆసక్తికరంగా మలిచారు. ట్రైలర్‌లోని విజువల్స్ చాలా వరకు బ్లూ అండ్ డార్క్ థీమ్‌లో సాగాయి. ముఖ్యంగా ఆ పాడుబడిన బంగ్లా, అక్కడ నేల మీద వేసి ఉన్న యంత్రాలు, క్షుద్ర పూజల సెటప్ సినిమాలోని మూడ్ ని ఎలివేట్ చేశాయి.కెమెరామెన్ సంతోష్ లైటింగ్ వాడిన విధానం, దానికి ఆర్‌ఆర్ ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తోడై కొన్ని చోట్ల ఉలిక్కిపడేలా చేశాయి. సౌండ్ డిజైన్ హార్రర్ సినిమాలకు ఎంత ముఖ్యమో ఈ సినిమా సౌండ్ డిజైనింగ్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తుందేమో అనిపిస్తుంది. డిసెంబర్ 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ చివరలో వచ్చే ట్విస్ట్ లు, ఫాస్ట్ కట్స్ సినిమా మీద ఒక క్యూరియాసిటీని అయితే క్రియేట్ చేశాయి.

# భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచిమరో పాట

టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్‌డేట్ అందించారు. రవితేజ, డింపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డింపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్‌తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్. అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా అయోమయానికి గురిచేశాయి అంటూ రవితేజ వాయిస్ ఓవర్‌తో సాగుతున్న వీడియో సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.




# 20 నిముషాల పాటు వెంకీ సందడి

## దర్శకుడు అనిల్ రావిపూడి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణేశ్, కేథరిన్ ట్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలెట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు.ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు.చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**- క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**



**హైదరాబాద్,డిసెంబర్8( వెలుతురు):**

ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైకర్

**- ఒకరు మృతి..మరొకరికి గాయాలు**




**మంచిర్యాల,డిసెంబర్8( వెలుతురు):**

మంచిర్యాల జిలా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన కొండపర్తి సందీప్ (26) అనే వ్యక్తికి తన భార్యతో కలిసి శ్రీరాంపూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం రాత్రి సందీప్ తన తోడల్లుడైన ఓదెలకు చెందిన సుమన్‌తో కలిసి శ్రీరాంపూర్ నుండి మంచిర్యాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. కాలేజ్ రోడ్డు సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగగానే బైక్ అదుపుతప్పి డివైడర్ కు ఢీ కొట్టడంతో కింద పడ్డారని తెలిపారు. ఈ ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతిచెందగా సుమన్ కు తీవ్ర గాయాలైనాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని సందీప్ మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సుమన్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.కాగా ప్రస్తుతం సందీప్ ఐఎన్టీయూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు దగ్గర డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.

# మరోమారు దావోస్‌కు చంద్రబాబు

**- జనవరి 19 నుంచి 23వ పర్యటన**



**అమరావతి,డిసెంబర్8( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఈ మేరకు సీఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను అధికార వర్గాలు ఖరారు చేశారు. సోమవారం దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. అయితే దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను కూడా సీఎం కలిసే అవకాశాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే ఛాన్స్ ఉంది. ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అమెరికాలోని డల్లాస్‌లో లోకేశ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

# పోలీసుల అదుపులో వల్లభనేని వంశీ అనుచరుడు

**- సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్న కొమ్మా కోట్లు**

**విజయవాడ,డిసెంబర్8( వెలుతురు):**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్‌కు బిగ్ షాక్ తగిలింది. వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లును విజయవాడ పటమట పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్నారు కొమ్మా కోట్లు.గత కొంతకాలంగా ఆయన అజ్ఞాతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు కొమ్మా కోట్లును పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొమ్మా కోట్లును అరెస్ట్ చేసినట్లు చూపనున్నారు పోలీసులు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. న్యాయాధికారి ముందు కొమ్మా కోట్లును హాజరు పరిచారు పోలీసులు. ఈ సందర్భంగా కొమ్మా కోట్లు మీడియాతో మాట్లాడారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని కొమ్మా కోట్లు స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, తన మీద పోలీసులు కేసు నమోదు చేశారని చెప్పుకొచ్చారు. అందువల్లే ఈరోజు పటమట పోలీస్టేషన్‌కు వచ్చి తాను లొంగిపోయానని తెలిపారు. కోర్టులో తనకు న్యాయం జరగుతుందనే నమ్మకం ఉందని కొమ్మా కోట్లు పేర్కొన్నారు.

# సబ్సిడీ రుణాల మంజేరులో నిర్లక్ష్యం

**- ఏపీఐఐసీ భవనం వద్ద ఆందోళన**

**- నల్ల కండువాలతో ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల నిరసన**

**మంగళగిరి,డిసెంబర్8( వెలుతురు):**

ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీల ద్వారా రుణాలు మంజూరు చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021వ సంవత్సరం నుండి 2025 వ సంవత్సరం వరకు 100 శాతం సబ్సిడీలు మంజూరు చేయకపోవడంతో గత ఐదు రోజుల నుండి ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆధ్వర్యంలో ఏపీఐఐసీ భవనం వద్ద ఆందోళన చేపట్టారు. నల్ల కండువాలతో సోమవారం ఆందోళన తీవ్రత పెరగడంతో ఏపీఐఐసీ భవనం లోపలకు పోనివ్వకుండా గేటు వద్దే పోలీసులు నిలిపియడం జరిగింది. దీంతో ఎస్సీ ఎస్టీ మహిళ, పురుషుల పారిశ్రామికవేత్తలు గేటు వద్దే మెడలో నల్ల కండువాలు వేసుకొని ఆందోళన చేస్తున్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు గత ఐదు సంవత్సరాల నుండి ఇవ్వవలసిన సబ్సిడీలు ఇచ్చేంతవరకు ఇక్కడే ఉంటామని కూర్చున్నారు. ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు లారీలు, ట్రాక్టర్లు, టిప్పర్లు తీసుకోవడం జరిగింది. బ్యాంకులకు కట్టవలసిన ఈఎంఐలు చెల్లించకపోవడంతో వాహనాలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ అప్పులు పుట్టక, తినడానికి తిండి లేక పస్తులతో అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఏపీఐఐసీ భవనం గేటు వద్ద ఆందోళన చేస్తూ 100? సబ్సిడీలు ఇస్తారా? లేక ఆత్మహత్యలు చేసుకోమంటారా అంటూ రోదిస్తున్నారు. గత నాలుగు రోజులుగా భవనం ఎదుట కూర్చోవడం జరిగిందని, పారిశ్రామికవేత్తలు ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా 200 మంది పైగా రావడంతో పోలీసులు లోపలికి పోనివ్వకుండా అడ్డగించడంతో గేటు వద్ద కూర్చొని ఆందోళన చేస్తున్నారు. కట్టు బట్టలతో పారిశ్రామికవేత్తలంతా తాడోపేడో తేల్చుకోవడానికి ఇక్కడకు వచ్చారు. ఇచ్చేంతవరకు ఇక్కడ నుండి కదిలేది లేదని



ఆందోళన చేస్తూ నినాదాలు చేస్తున్నారు. ఎం ఎస్ ఎం ఈ ఓ ఎస్ డి వచ్చి చర్చలు జరిపినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. చర్చల్లో ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు కంపెనీలకు 100? సబ్సిడీలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఆధారాలతో సహా తమ దగ్గర ఉన్నాయని చూపించారు. అయితే ఓ ఎస్ డి మాత్రం అలాంటిదేమీ జరగలేదని మాట్లాడుతుండగా ఒకసారిగా అంతా లేచి జరిగిందని, ఫోన్ లో ఉన్న సమాచారాన్ని చూపించడం చేశారు. దీంతో ఓ ఎస్ డి ఏమి చేయలేక ఒక గంట తర్వాత మాట్లాడదామని చెప్పి వెళ్ళిపోయారు. గత నాలుగు రోజులుగా ఇక్కడే ఉంటూ నిరసన తెలియజేస్తున్న నాగలక్ష్మి అనే మహిళ శ్రామికవేత్త సోమవారం స్పృహ తప్పి పడిపోయింది. దీంతో కాసేపు పోలీసులు హడావుడి చేశారు. అయితే నిమ్మరసం, మంచినీళ్లు తాగడం వల్ల మరలా లేసి కూర్చుంది. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇవ్వవలసిన సబ్సిడీలు 100 శాతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కే జీవన్ సాగర్, కే రాధిక ఏపీఐఐసీ భవనం వద్దకు వచ్చి మద్దతు తెలియజేశారు. పాలక పార్టీలు వైసీపీ అయిన, కూటమి ప్రభుత్వమైన దళిత, ఎస్టీలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. 100? సబ్సిడీ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్యాలయానికి తాళం

**- గోరిసత్తిబాబుపై చర్యకు ఫిర్యాదు**

**భీమవరం,డిసెంబర్8( వెలుతురు):**

పశ్చిమ గోదావరి నరసాపురం మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి కౌన్సిల్ సభ్యులను నిర్బంధించిన గోరి సత్తిబాబు పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైసీపీ కౌన్సిల్ సభ్యులు కోరారు. సోమవారం నరసాపురం డీఎస్పీ డా.జి.శ్రీవేద, భీమవరం పీజీఆర్ఎస్ లో జేసీ రాహుల్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ నెల 6వ తేదీన కౌన్సిల్ కు సంబంధం లేని గోరి సత్తిబాబు తాళం వేసి, పెట్రోల్ పోసి అంటించేస్తానని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# ఎమ్మెల్యే ప్రివిలేజ్ వ్యవహారం

**- ఎమ్మెల్యేల పట్ల అగౌరవం తగదని కమిటీ హెచ్చరిక**



**అమరావతి,డిసెంబర్8( వెలుతురు):**

అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ సోమవారం భేటీ అయ్యింది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్లాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా అని కమిటీ మండిపడింది. తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019-24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గే ప్రోటోకాల్ పాటించలేకపోయామని అధికారులు వివరణ ఇచ్చారు. కమిటీని క్షమాపణలు కోరి, తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com